రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టింది
రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM
3rd ANNIVERSARY CELEBRATIONS
గత రెండు సంవత్సరాలుగా ఆదరించిన పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు కృతజ్ఞతలు
ఎడిటర్ - చల్లా శ్రీకాంత్,
చీఫ్ ఎడిటర్ - చల్లా శ్రీనివాసరావు

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 168 | శుక్రవారం 27 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 168 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 27 FRIDAY february 2026 | PAGES : 8 | Rs :2-00

# నదుల అనుసంధానమే శ్రీరామరక్ష



- వంశధార నుంచి పెన్నా వరకూ నదులను అనుసంధానించాలి: పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుతో మేలు
- కాళేశ్వరం కట్టినా మేం అభ్యంతరం చెప్పలేదు: గోదవరిలో వృధా జలాలు వినియోగంలోకి తెస్తాం
- నదుల అనుసంధానంతో తెలుగుతల్లికి జలహారతి పడతా: తాగు,సాగునీటి సరఫరా లక్ష్యంగా ప్రాజెక్టుల నిర్మాణం
- సాగునీటి రంగంపై శాసనసభలో సీఎం చంద్రబాబు

అమరావతి : పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరోమారు స్పష్టం చేశారు. గోదావరి నుంచి సముద్రంలోకి వెళ్లే వృథాగా వరద జలాలను.. ఆయా ప్రాజెక్ట్‌లకు తరలిస్తామని పేర్కొన్నారు. గోదావరిపై ఎగువన తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, దీనికి తాము అభ్యంతరం చెప్పలేదని ప్రస్తావించారు. రెండు తెలుగు రాష్ట్రాలకూ దీని వల్ల లాభం కలుగుతుందని ఉద్ఘాటించారు. పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకి పొరుగు రాష్ట్రం అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. ప్రకృతిని ఆరాధించడం.. నీటిని పూజించే సంప్రదాయం మనదని సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరికి అఖండ హారతి ఇచ్చామని, కృష్ణాకు పవిత్ర హారతి ఇచ్చామని గుర్తు చేస్తూ.. నదులను పూజించడం సంప్రదాయంగా పెట్టుకున్నామని తెలిపారు. సాగునీటి రంగంపై సీఎం చంద్రబాబు శాసనసభలో మాట్లాడారు. గంగా- కావేరి అనుసంధానం కావాలనేది నా ప్రగాఢ ఆకాంక్ష అని చెప్పారు. ఏ పనైనా చిన్న ఆలోచనతోనే మొదలవుతుంది. గంగా-కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయి. నదుల అనుసంధానం చేసి తెలుగుతల్లికి జలహారతి ఇచ్చే బాధ్యత మాది. నదుల అనుసంధానం వల్ల నీటి సమస్యలు తగ్గుతాయి. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ ఎన్డీయే లేదా తెదేపా హయాంలోనే జరిగాయి. పట్టిసీమ నుంచి 100 టీఎంసీలు కృష్ణాకు తీసుకొచ్చాం. వెలిగొండ ప్రాజెక్టుకు నేనే శంకుస్థాపన చేశా... నేనే పూర్తి చేస్తున్నా. ధవళేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుపెట్టుకుంటున్నారు. గోదావరి జిల్లాల్లో కాటన్ దొర విగ్రహాలు పెట్టి పూజిస్తున్నారని చంద్రబాబు అన్నారు. 2047 విజన్‌లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రధానంగా నీటి భద్రతపైనే దృష్టి సారించిందని సీఎం వ్యాఖ్యానించారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత తమ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. గోదావరికి అఖండ హారతి, కృష్ణా నదికి పవిత్ర హారతి ఇవ్వడం ద్వారా జలాలను అత్యంత విలువైన వనరుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. గోదావరి నది నుంచి సగటున ఏడాదికి 3 వేల టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయని వివరించారు. వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలో నదులను అనుసంధానిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గంగా-కావేరీ అనుసంధానం జరగాలన్నది తన ప్రగాఢమైన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. గంగా - కావేరి అనుసంధానం సాధ్యా సాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయని ప్రస్తావించారు. నదులు అనుసంధానం చేసి, తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. హంద్రీనీవా ద్వారా 738 కిలోమీటర్ల మేర కాలువలను విస్తరించి కుప్పంలో పరమ సముద్రం చెరువు వరకూ నీరిచ్చామని వివరించారు. మడకశిర వరకూ నీళ్లు తీసుకెళ్లి ఆ ప్రాంత దాహార్తిని తీర్చామన్నారు. ఎన్టీఆర్ హయాంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రినీవా లాంటి ప్రాజెక్టులు చేపట్టినట్లు ప్రస్తావించారు. సాగునీటిపై 2014 నుంచి 2019లో రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. గడిచిన 20 నెలలుగా రూ.20 వేల కోట్ల వరకూ ఖర్చు చేయగలిగామని వివరించారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకూ నీరిచ్చి, శ్రీశైలంలో నీటిని పొదుపు చేసి 100 టీఎంసీలను రాయలసీమకు తరలించామని వెల్లడించారు. అందుకే ఆ ప్రాంతం రతనాల సీమగా మారిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మార్కాపురంతో సహా వివిధ ప్రాంతాలకు న్యాయం చేస్తామని సీఎం చంద్రబాబు భరోసా కల్పించారు. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా మార్కాపురం, ఒంగోలు జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. 30 ఏళ్ల ముందు ఆ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి.. మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లు ఇస్తామని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2500 కోట్ల మేర ఇంకా ఖర్చు చేయాల్సి ఉందని వివరించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ఈ క్రెడిట్ మొత్తం వైసీపీనే చోరీ చేస్తోందని ఆగ్రహించారు. వెలిగొండకు నీళ్లు రాకుండానే జగన్ రెడ్డి రిబ్బన్ కట్ చేశారని ఎద్దేవా చేశారు. క'ప్రస్తుతం 793 టీఎంసీల నీటితో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లూ కళకళలాడుతున్నాయి. మే 15 తేదీన నారుమళ్లకు నీరిచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. 16 లక్షల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ సాగుతో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ ఉంది. నీటి నిర్వహణ నుంచి పొదుపు చేసే వరకూ నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగిస్తున్నాం. ఏపీ వ్యాప్తంగా భూగర్భ జలాల పెంపునకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సగటున 7 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉన్నాయి. భూగర్భజ లాలు గణనీయంగా పెరగటంతో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల ద్వారా వినియోగం కూడా తగ్గింది. తద్వారా రూ.91 కోట్ల మేర విద్యుత్ కూడా ఆదా అయ్యింది. ఏపీలో 50 శాతం గ్రీన్ కవర్ పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక్క తిరుమలలోనే 89 శాతం మేర పచ్చదనం ఉంది. గత పాలనలో గుండ్ల కమ్మ గేట్లు కొట్టుకుపోతే గేట్లు పెట్టేందుకు కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. వైసీపీ హయాంలో పోలవరం డయాఫ్రాం వాల్ కొట్టుకుపోతే.. దాన్ని కూడా గుర్తించలేదు. జగన్ హయాంలో చేయని తప్పునకు నన్ను 53 రోజుల పాటు జైల్లో పెట్టారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నాను. కావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్టుకున్నాయో చూశాం. నీరుంటే ఎలాంటి సమస్యలూ రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యల్ని తీసుకొస్తున్నారు. ఏపీకి ఉండే వాటర్ సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నాను. వ్యవసాయానికి, పరిశ్రమలకు నీరు ఇవ్వడంతో పాటూ ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యాన్ని సాధించినట్లే. తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకూ నీరిచ్చే ధృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం. రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు బ్లూ ప్రింట్‌ను కూడా సిద్ధం చేస్తున్నాం' అని సీఎం నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చేయని నేరానికి నన్ను గత పాలకులు.. 53 రోజులు పాటు జైల్లో పెట్టారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నా. కావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్లా డుకుంటున్నాయో చూశాం. నీరు పుష్కలంగా ఉంటే ఎలాంటి సమస్యలు రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీ యం కోసమే నీటి సమస్యలను తీసుకొస్తున్నారు. ఏపీకి ఉండే వాటర్‌సె క్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నా. సాగునీరు, పరిశ్రమలకు నీరు, ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యం సాధించినట్లే. తెలుగుతల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పం. రాష్ట్రంలో ప్రాజెక్టుల పూర్తికి బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నాం అని చంద్రబాబు వివరించారు.

# తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

- పేదల ఇళ్లు కూల్చిన దుర్మార్గులు: ముగ్గురు మంత్రుల పన్నాగం ఇది
- అసెంబ్లీలో మీ పక్షాన పోరాడుతాం: కోర్టుల్లో పైసా ఖర్చు లేకుండా నిలబడతాం
- వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కెటీఆర్



ఖమ్మం : తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభ మవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. మీ అందరికీ న్యాయం జరిగేవరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాంతంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారందరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా మీ తరపున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కార్ కనికరం లేకుండా ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలో వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళ్లు కోల్పోయిన వెలుగు మట్ల బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మిమ్మల్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుస్తరు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీరు ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు ఆన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు. ఓపీడీఆర్ వాళ్లు గతంలో ఎప్పుడో చేసిన పని. పాపం వాళ్లేం తప్పు చేయలేదు.. మీకు పట్టాలిప్పించారు. వాళ్లు తప్పు చేసిందేమి లేదు.. ఇప్పుడు వాళ్లను పట్టుకుని ప్రభుత్వం నానా మాటలు అంటోంది. ల్యాండ్ మాఫియానట.. ఎవడమ్మా ల్యాండ్ మాఫియా.. ఎవడైతే ఇవాళ మీ చుట్టూ వందల ఎకరాలు కొన్నాడో.. ఎవడైతే పేదవాడి ఇల్లు కట్టుకున్నడో వాడు మాఫియానా..? మీకు జరిగిన కష్టం.. మీ ఏడుపులు రాష్ట్రం మొత్తం చూసింది. మీ పిల్లలు, మీరు పడుతున్న అవస్థలు చూసే కేసీఆర్ సార్ మమ్మల్ని పంపించారు. దయచేసి ధైర్యంగా ఉండండి.. మీకు అన్ని రకాలుగా అండగా అజయ్ అన్న, మా ఎంపీ గాయత్రి రవిచంద్ర ఉంటారన్నారు. ఏ తప్పూ జరుగకపోతే ఆర్డీవోను ఎందుకు వెంటనే బదిలీ చేశారు. సమాధానం చెప్పాలే ప్రభుత్వం. మంత్రులు తప్పు చేయకపోతే.. నిజంగా ధైర్యముంటే వాళ్లెందుకు రావడం లేదు.. ఇక్కడికి.. వాళ్లొచ్చి మాట్లాడాలి కదా.. అందుకే మీరు ధైర్యంగా ఉండండి. మీ వెంబడి కేసీఆర్ అన్న ఉన్నడు.. కేటీఆర్ అన్న ఉన్నడు. మేమంతా ఉన్నం. ఎట్టి పరిస్థితుల్లో మీకు న్యాయం జరిగేదాకా మేము అండగా ఉంటామని హామీనిచ్చారు. మీకు అన్ని కాగితాలున్నాయి.. కోర్టుకు పోదాం.. కోర్టుకు కూడా మీరు రూపాయి ఖర్చు పెట్టుకునే పని లేదు. పార్టీ తరపున మేం కొట్లాడుతాం.. మీకు మేం అండగా ఉంటాం. మళ్లీ వస్తాం మిమ్మల్ని కాపాడుకుంటాం. న్యాయపరంగా పట్టాలిప్పించే ప్రయత్నం చేస్తాం. దయచేసి ఐకమత్యాన్ని కోల్పోకండి.. సంఘటితంగా, ఒక్కటిగా ఉండండిని సూచించారు.

# విహెచ్, జెట్టిలకు రాజ్యసభ ఇవ్వాలి

- ఆ ఇద్దరి సభ్యతంవాలపై ఆలోచన చేయాలని
- ఖర్గేను కలిసి కోరిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



న్యూఢిల్లీ: తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి ఇవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు. ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్‌గా, స్టూడెంట్ లీడర్‌గా.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు. జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటెర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని గుర్తుచేశారు. హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడుసార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఆయనకు రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. వి.హనుమంతరావు చురుకైన వ్యక్తి అని, ఆయనకు మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని ఖర్గేను కోరానని అన్నారు. కమిటీలో చర్చిస్తామని ఖర్గే హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# చిన్నారి మృతి కారకులను శిక్షించాలి

నాగర్‌కర్నూల్,: కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన వారిని శిక్షించాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం నాగర్ కర్నూల్ కేంద్రంలో కుమ్మెర బాధితుల పక్షాన చేపట్టిన దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులలో దోషులపై చర్యలు తీసుకోకుంటే హైదరాబాద్‌ను దిగ్బంధం చేస్తామని , అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అభం శుభం తెలియని చిన్నారి మృతికి కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. నిందితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల కొనసాగుతున్న వివక్ష, దాడులు, దౌర్జన్యాలు, ఆలయాల్లో ప్రవేశంపై ఆంక్షలు కొనసాగడం బాధాకరమని అన్నారు.దేవుడిని దర్శించుకునే అర్హత బలహీన వర్గాలకు లేదా ? అని ప్రశ్నించారు. కుమ్మెర



దోషులను రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

# ఎడిటోరియల్

## నాలుగేళ్లయినా ముగియని ఉక్రెయిన్ సంక్షోభం !

పపంచంలో ఏ యుద్ధాలను తీసుకున్నా నష్టపోతున్నది ప్రజలే. ఆయా దేశాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ప్రపంచ దేశాలను నష్టాల కుంపట్లో పడేస్తున్నాయి. రష్యా,ఉక్రెయిన్ యుద్ధం మొదలై నాలుగేళ్లు దాటింది. ఎందుకు యుద్ధం మొదలు పెట్టారో తెలియడం లేదు. అలాగని ముగింపు కూడా పలకడం లేదు. ఈ రావణ కాష్టం ఇప్పట్లో చల్లారేలా లేదు. అగ్రరాజ్యం తలచుకుంటే అంతే సంగతులని రష్యా నిరూపిస్తే... అమెరికా దానిని నిజం చేసింది. రష్యా బాటలోనే అమెరికా కూడా అడపాదడపా దాడులతో ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకోవాలని చూస్తోంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక భౌతిక దాడులతో పాటు, ఆర్థిక దాడులతో ప్రపంచాన్ని బెంబేలెత్తిస్తున్నారు. ఇకపోతే ఒకప్పటి సోవియట్ యూనియన్‌లోని ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ చేష్టల కారణంగా రష్యాతో కయ్యానికి దిగారు. పుతిన్, ఎలన్‌స్కీ ఇద్దరూ బాగానే ఉన్నారు. కానీ ఇరు దేశాల ప్రజలు తీరని సంక్షోభంలో కూరుకు పోయాయరు. వేలాదిమంది మృత్యువాత పడ్డారు. ఫిబ్రవరి 24వ తేదీతో ఉక్రెయిన్ యుద్ధం ఐదెయేట ప్రవేశించింది. దీనికి బాధ్యులైన నాటో కూటమి దేశాలు ఎలా, ఎప్పుడు ముగింపు పలుకుతాయో తెలియటం లేదు. నిజానికి ట్రంప్ కూడా ముగింపు చేసే సాహసం జరగడం లేదు. యుద్ధాలకు నేను ముగింపు పలుకుతున్నానని బీరాలు పలికిన ట్రంప్ ఈ యుద్ధాన్ని కూడా ఆపుతానని చెప్పినా, ఆ పని చేయలేక పోయారు. ఉక్రెయిన్ తాజా సంక్షోభానికి నాలుగేళ్లు నిండినప్పటికీ నిజానికి 2014 నుంచి ఈ అంతర్యుద్ధం కొనసాగుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా ఖండంలో దీర్ఘకాలం సాగిన పోరుగా ఇప్పటికే చరిత్రలో ఉక్రెయిన్ సంక్షోభం నమోదైంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రపంచం మీద ప్రభావం చూపుతున్నది. ఏ దేశం కూడా ఎదుర్కోని తీవ్రమైన ఆంక్షలను రష్యా మీద నాటో కూటమి దేశాలు అమలు చేస్తున్నాయి. రష్యాతో వాణిజ్య లావాదేవీలు నిర్వహించే భారత్ తదితర దేశాల మీద కూడా అపరాధ పన్నుల విధింపు, ఇతర చర్యలు తీసుకుంటామని అమెరికా బెదిరిస్తున్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనకుండా చేసిన ట్రంప్ ఎలా పెత్తనం సాగిస్తున్నాడో గమనించవచ్చు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ పోరులో రెండు దేశాలకు జరిగిన నష్టాల గురించి పరస్పరం అతిశయోక్తులు తప్ప నిజానిజాలు వెల్లడి కావటం లేదు. రెండు వైపులా 20 లక్షల మంది సైనికులు గాయపడటం లేదా మరణించి ఉంటారన్నది ఒక అంచనా. పన్నెండున్నర లక్షల మంది రష్యన్లు మరణించి నట్లు ఉక్రెయిన్ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే సిఎస్ఐఎస్ అనే సంస్థ 3.25 లక్షల మంది మరణించటంతో సహా పన్నెండు లక్షల మంది రష్యా వైపు బాధితులు ఉన్నట్లు చెబుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏ పోరులోనూ ఇంత నష్టం జరగలేదు. తమకు వ్యతిరేకంగా నాటో విస్తరణ పేరుతో ఉక్రెయిన్‌కు సభ్యత్వ మిచ్చి తమ ముంగిటకు అణ్వాయుధాలను మోహరించాలన్న అమెరికా ఎత్తుగడలను వమ్ము చేస్తూ గతంలో తన ప్రాంతంగా ఉన్న క్రిమియా ద్వీపాన్ని రష్యా ఆ ఏడాది విలీనం చేసుకుంది. ఉక్రెయిన్ పాలకులు అప్పటి నుంచి రష్యన్లు మెజారిటీగా ఉన్న తమ డాన్‌బాస్ ప్రాంతంపై దాడులకు మిలిటరీని దించారు. దానికి వ్యతిరేకంగా ఆ ప్రాంతంలో తలెత్తిన తిరుగుబాటుకు రష్యా మద్దతు ఇచ్చింది. సైనిక చర్య ప్రారంభించి నప్పటి నుంచి నాలుగేళ్ల కాలంలో 26 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మెల్లమెల్లగా కొత్త ప్రాంతాలకు చొచ్చుకుపోతున్నది. ఈ నాలుగేళ్ల యుద్ధ పర్యవసానాలను పరిశీలిస్తే ఇది అంత తేలికగా ముగిసేలా లేదు. పుతిన్ కూడా వదిలేలా లేరు. ఇప్పుడున్న యథాతథ స్థితిలో పోరు ముగించటానికి తాము సిద్ధమేనని, అయితే డాన్‌బాస్ తూర్పు ప్రాంతంలో తమ మిలిటరీ అక్కడే ఉండాలని జెలెన్‌స్కీ పట్టుబడుతున్నాడు. ఉక్రెయిన్ తిరుగుబాటు ప్రాంతాలకు
స్వాతంత్ర్యం ఇవ్వాలని, దాని మిలిటరీ బలం, ఆయుధాలను పరిమితం చేయాలని, మరేదేశ మిలిటరీ ఏ రూపంలోనూ ఉక్రెయిన్ గడ్డ మీద ఉండకూడదని పుతిన్ పునరుద్ఘాటిస్తున్నాడు. అయితే అమెరికా ప్రభావంలో ఉన్న జెలెన్‌స్కీ మాత్రం పాత సోవియట్ బంధాన్ని మరచి వ్యవహరించడమే యుద్ధానికి హేతువుగా గుర్తించాలి. ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా, మిలిటరీ రవాణాకు కీలకమైన రైల్వేలు, రోడ్లు ఈ ప్రాంతంలోనే ఉన్నందున వాటిని వదులుకొనేందుకు పుతిన్ సిద్ధంగా లేడు. ఇకపోతే దాడుల కారణంగా ఉక్రెయిన్ జనాభా 4.2 కోట్ల మందిలో నాలుగో వంతు మంది ఇతర దేశాలకు తరలిపోయినట్లు చెబుతున్నారు. రష్యా ఆధీనంలోని ప్రాంతాలలో 50 లక్షల మంది నివశిస్తున్నారు. క్రిమియాతో సహా 26 శాతం భూ భాగాన్ని ఉక్రెయిన్ కోల్పోయింది. అయితే జెలెన్‌స్కీ దళాలు తిరిగి స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను తీసి వేస్తే ఆ మొత్తం 20 శాతానికి తగ్గినట్లు మరొక అంచనా. గత మూడు సంవత్సరాల్లో పెద్దగా రష్యన్లు ముందుకు పోలేదని మరి కొందరు చెబుతున్నారు. రష్యా సైనిక చర్య ప్రారంభం నుంచి నాలుగేళ్లలో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోయింది. రష్యా ప్రధాన కేంద్రీకరణ మౌలిక సదుపాయాలను నాశనం చేయటం, ఆర్థిక మూలాలను దెబ్బ తీయటంపైనే కొనసాగుతున్నది. విద్యుత్ సరఫరా తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా ఫ్యాక్టరీలను నడిపేందుకు డీజిల్ జనరేటర్లను ఆశ్రయించాల్సిన దుస్థితి. మిలిటరీ చర్య ప్రారంభించిన తొలి రోజుల్లో పుతిన్ యంత్రాంగం వేసిన అంచనాలు దెబ్బతిన్నాయి. నాటో కూటమి దేశాలు ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, ఆర్థిక సాయంతో పాటు రష్యన్ మిలిటరీ కదలికల గురించి కీలకమైన సమాచారాన్ని అందించటంతో తీవ్రమైన ఎదురుదెబ్బలు తగిలాయి. దాంతో వ్యూహం మార్చు కోవాల్సి వచ్చింది. కొన్ని వారాల్లో కీవ్ పతనం అవుతుందన మాస్కో అంచనాలు తప్పాయి. రష్యా కోరిన విధంగా కొంత ప్రాంతాన్ని కోల్పోయి ఒప్పందం చేసుకుంటే సరే లేకపోతే ఉక్రెయిన్ గెలిచే అవకాశాలు లేవని డోనాల్డ్ ట్రంప్ గతేడాది నవంబరులో బహిరంగంగానే చెప్పాడు. గతేడాది ఇరాన్ మీద దాడులు, మరోసారి హెచ్చరికలు, వెనిజులా అధ్యక్షుడిని అపహరించిన డోనాల్డ్ ట్రంప్ రష్యా మీద చర్యకు ఎందుకు వెనకాడుతున్నట్లు అని కొందరు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. రష్యా మీద ఎన్ని ఆంక్షలు విధించినప్పటికీ అవి పనిచేయటం లేదని ట్రంప్‌కు అర్థమైంది. మొత్తానికి ఈ రావణ కాష్టం చల్లారేలా లేదు. ఇరు దేశాలు కూర్చుంటేనే సయోధ్య కుదరగలదు. అమెరికాలాంటి దేశాలు, నాటో జోక్యం వల్లనే ఇది మరింత ముదిరిందన్న సుస్పష్టం.

# ఆనాడు తండ్రి ఇప్పుడు తనయురాలు....

## ముస్లిం మహిళల హర్షద్వానాలతో డాక్టర్ లక్ష్మీ.మసీదు ప్రహరీ గోడ శంకుస్థాపన

రాయల్ జర్నలిజం ( దర్శి)ఫిబ్రవరి 26 : ఆనాడు తండ్రి ఎమ్మెల్యేగా ఉండగా మసీదు నిర్మాణానికి సహాయం చేస్తే నేడు తనయురాలు డాక్టర్ లక్ష్మీ ప్రహరీ గోడ నిర్మాణానికి సహకరించారని ముస్లిం పెద్దలు కొనియాడారు. ముండ్లమూరు మండలం అగ్రహారం గ్రామంలో గురువారం మసీదు ప్రహరీ గోడ నిర్మాణంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారు ముస్లిం మహిళలతో కలిసి ప్రహరీ గోడ నిర్మాణ పనులలో నేను సైతం అంటూ బిందె పట్టుకొని పునాదుల్లో నీళ్లు పోసి తండ్రికి తగ్గ తనయురాలుగా నిరూపించుకున్నారు. ఆనాడు మార్టూరు శాసనసభ్యులుగా ఉన్న గొట్టిపాటి నరసయ్య అగ్రహారం మసీదు నిర్మాణానికి సిమెంటు ఇచ్చి నిధులు ఇప్పించి కృషి చేశారు. ఇప్పుడు ఆయన తనయురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు మాతో పాటు చేయి చేయి కలిపి పునాదుల్లో నీరు పోస్తూ అభివృద్ధిలో నేను సైతం అంటూ ముందు ఉండడాన్ని అందరూ హర్షిస్తున్నారు. మరియు అదే గ్రామం లో పంచాయతీ 5 లక్షల రూపాల నిధులతో సి సి రోడ్ కి భూమి పూజ చేసారు.తదుపరి గ్రామ ముస్లిం సోదరులు, పెద్దతో కలిసి మసీదులో ప్రత్యక ప్రార్థనలు చేసిన టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ .ఈ కార్యక్రమం లో ములమూరు మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట రామారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు రావులపల్లి విరాంజీ, క్లస్టర్



రాఘవరెడ్డి, రామారావు, నాగరాజు, పౌలు, మేదరమెట్ల వెంకట్రావు, తెల్లయ్య, కూటమి శ్రేణులు తదితరులు ఉన్నారు.

# మార్చి ఒకటి న పెద్దఎత్తున మరో ఉచిత మెగా మెడికల్ క్యాంప్

రాయల్ జర్నలిజం (దర్శి) ఫిబ్రవరి 26 :
దర్శి ప్రాంత ప్రజలకు శుభవార్త మరోసారి మన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఉచిత మెగా మెడికల్ క్యాంప్. మార్చి 1వ తేదీ ఆదివారం దర్శి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. దర్శి ప్రజల ఆరోగ్యం బాధ్యత ఒక డాక్టర్ గా నేను తీసుకున్నానని ఏడాది క్రితం మెగా మెడికల్ క్యాంపు ని ఏర్పాటు చేశామని అందులో దాదాపు 5,000 మంది ప్రజానీకం వివిధ వైద్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు అందుకున్నారని ఆ సందర్భంగా ప్రజానీకం యొక్క ఆరోగ్యం పట్ల మరింత బాధ్యత పెరిగింది అన్నారు అందుకే తిరిగి మరోసారి మార్చి 1వ తేదీ పెద్ద ఎత్తున మరో ఉచిత మెగా మెడికల్ క్యాంపును అన్ని విభాగాల డాక్టర్లతో ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ అవకాశాన్ని దర్శి నియోజకవర్గంలోని ప్రజానీకం రాజకీయ, కుల, మతాలకతీతంగా పాల్గొని ఆరోగ్యాలను సంరక్షించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ మెగా మెడికల్ క్యాంపులో గుండె, చాతి, నరములు, గైనిక్, చిన్నపిల్లల డాక్టర్లు, జనరల్ మెడిసిన్ డాక్టర్లు ఇలా వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులచే మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ఆరోగ్యం పట్ల ప్రజలు నిర్లక్ష్యం వహించవద్దని ఆమె సూచించారు. నేడు హార్ట్ ఎటాక్ వల్ల అనుకోకుండా అనేక మరణాలు సంభవిస్తున్నాయని కేవలం గ్యాస్ అనే పేరుతో నిర్లక్ష్యం చేయడం వల్లే ఇలా జరుగుతుందని వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆమె వివరించారు. ఏదైనా పెద్ద వ్యాధులకు సంబంధించి అవసరమైన వైద్యము ఆపరేషన్లు వంటివి అవసరమైతే ఎన్టీఆర్ వైద్య సేవ, ప్రభుత్వం నుండి కూడా తగిన ఆర్థిక సాయం అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఆమె ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు.

# పారదర్శకతతో ఓటర్ల నమోదు: ఆర్డీవో చంద్రశేఖర్



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 26: నియోజకవర్గంలో ఓటర్ల నమోదు పక్రియ పారదర్శకంగా జరుగుతుందని చీరాల ఆర్డీవో టి. చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఆర్డీవో ఆధ్వర్యంలో చీరాల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటర్ల నమోదు సవరణ, తొలగింపు కార్యక్రమాలు పారదర్శకతో బిఎల్వోలు చేస్తున్నారని, ఏమైనా లోటు పాట్లు ఉంటే తమ దృష్టికి తేవాలని అన్నారు. అలాగే ఇప్పటివరకు చేర్చిన ఓటర్లు, సవరించిన, తొలగించిన ఓటర్ల వివరాలు తెలియజేశారు. ముఖ్యంగా అన్ని రాజకీయ పార్టీల వారు తమ బూతు ఏజెంట్ల వివరాలు విధిగా ఇవ్వాలని. మార్చి రెండవ వారం లోపల బూత్ ఏజెంట్ లిస్టు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల, వేటపాలెం తహసీల్దార్లు గోపికృష్ణ, గీతా రాణి, చీరాల, వేటపాలెం ఎంపీడీవోలు విజయ శ్రీ, రాజేష్ బాబు, చీరాల మున్సిపల్ కమిషనర్ డేనియర్ జోసెఫ్, జనసేన పార్టీ నుండి గూడూరు శివరాం ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నుండి కీర్తి ప్రసాద్, బీఎస్పీ నుండి భగత్ సింగ్, సిపిఎం నుండి ఎన్. బాబురావు, వైఎస్ఆర్సిపి నుండి బత్తుల అనిల్, గుంటూరు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నుండి షేక్ అలీమ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూరు శాతం సౌర విద్యుత్ ఉత్పత్తి, వినియోగం పొందితే ఆదర్శ గ్రామంగా ప్రకటించాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 26
ప్రధానమంత్రి సూర్య ఘర్ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ఆదర్శ గ్రామం పథకం జిల్లా స్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. సౌర విద్యుత్ ఉత్పత్తి, వినియోగం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ఆదర్శ గ్రామాల పథకాన్ని ప్రయోగాత్మకంగా అభివృద్ధి చేయాలన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఆరు గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆ గ్రామాలలో నూరు శాతం సౌర విద్యుత్ ఉత్పత్తి, వినియోగం పొందితే ఆదర్శ గ్రామంగా ప్రకటించాలన్నారు. బాపట్ల నియోజకవర్గం కింద పిట్టలవానిపాలెం మండలం పిట్టలవానిపాలెం గ్రామంలో 12,036 గృహాలకు సూర్యఘర్ వర్తింపచేయాలన్నారు. చీరాల నియోజకవర్గం కింద వేటపాలెం మండలం కొత్తపేట గ్రామంలో 16,931 గృహాలకు సూర్యఘర్ వర్తింపచేయాలన్నారు. పర్చూరు నియోజకవర్గం కింద కారంచేడు మండలం కారంచేడు గ్రామంలో 11,667 గృహాలు, రేపల్లె నియోజకవర్గం కింద చెరుకుపల్లి మండలం కనగాల గ్రామంలో 7,192 గృహాలు, వేమూరు నియోజకవర్గం కింద చుండూరు మండలం యడ్లపల్లి గ్రామంలో 8,300 గృహాలకు సూర్యఘర్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా ఆ గ్రామానికి కేంద్రం నుంచి రూ.ఒక కోటి నిధులు వస్తాయన్నారు. సంపూర్ణంగా ఆదర్శ గ్రామాలను చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. అద్దంకి నియోజక వర్గం కొరిశపాడు మండలం రావినూతల గ్రామంలోనూ 8,279 గృహాలకు కేంద్ర ప్రభుత్వం



అమలు చేస్తున్న పథకాన్ని వర్తింప చేయాలన్నారు. ప్రజలకు సౌర విద్యుత్ వెలుగులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సి పి డి సి ఎల్ ఎస్ఈ ఆంజనేయులు, ప్రకాశం డిప్యూటీ సీఈవో బాలమ్మ, గుంటూరు డిప్యూటీ సీఈవో కృష్ణ, ఎల్ డి ఎం శివకృష్ణ, విద్యుత్ శాఖ డీఈలు, తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి పోలీస్టేషన్లో సబ్ డివిజన్ క్రైమ్ మీటింగ్ నిర్వహించిన పోలవరం డి.ఎస్.పి వెంకటేశ్వరరావు

జీలుగుమిల్లి ఫిబ్రవరి 26 జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ లో సబ్ డివిజనల్ క్రైమ్ మీటింగ్ నిర్వహించిన పోలవరం డిఎస్ పి వెంకటేశ్వరరావు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఏడు మండలాల ఎస్సైలు సీఐలు మంత్లీ సబ్ డివిజన్ క్రైమ్ మీటింగ్ లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి సిఐ బి. వెంకటేశ్వరరావు ,పోలవరం సిఐ బాల సురేష్ బాబు ,కుక్కునూరు సిఐ రమేష్ ,జీలుగుమిల్లి ఎస్ఐ వాసం కాంత్ కుమార్, కొయ్యలగూడెం ఎస్ఐ చంద్రశేఖర్, బుట్టాయిగూడెం ఎస్ఐ మల్లేశ్వరరావు, టీ .నర్సాపురం ఎస్ఐ జయ బాబు కుక్కునూరు ఎస్ఐ పవన్ కుమార్, వేలేరుపాడు ఎస్ఐ నవీన్ కుమార్ , సిబ్బంది పాల్గొన్నారు

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# అత్యవసర సమయంలో శక్తి యాప్ ఎంతో ఉపయోగకరం



రాయల్ జర్నలిజం (వేటపాలెం ), ఫిబ్రవరి 26:
అత్యవసర సమయంలో మహిళలకు శక్తి యాప్ ఎంతో ఉపయోగకరమని వేటపాలెం జడ్పీ హైస్కూలు హెచ్ఎం డి. సరోజిని తెలియజేశారు. చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఆధ్వర్యంలో వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు గురువారం విద్యార్థులకు శక్తి యాప్, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి బృందం కానిస్టేబుల్ కె. సుబ్బారావు 'శక్తి యాప్' అత్యవసర సమయంలో మహిళలు తక్షణ సహాయం పొందేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలను అరికట్టడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పిస్తూ, ఎవరైనా ఇబ్బంది పెట్టాలని చూస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాల దృష్ట్యా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా వేదికల్లో వచ్చే అపరిచిత లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తితే, ఆ సమస్యను బట్టి వెంటనే హెల్ప్ లైన్ నెంబర్లు 112, 181, 1091, 1098, 1972లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో) గురించి కూడా వివరించారు. శక్తి టీం, డి అడిక్షన్ సెంటర్ నిర్వాహకులతో కలిసి విద్యార్థులు గంజాయి వద్దు బ్రో అనే స్కిట్ ను ప్రదర్శింపగా ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని అధ్యక్షత వహించగా, చిన్నగంజాం డి అడిక్షన్ సెంటర్ నిర్వాహకులు సయ్యద్ నాగూర్ భాషా, సిహెచ్. రంగనాయకులు, కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నెల్లూరులో జన ప్రభంజనం



రాయల్ జర్నలిజం (నెల్లూరు) ఫిబ్రవరి 26 :స్కిల్ డెవలప్‌మెంట్ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత కొండూరు అజయ్ రెడ్డి (రైల్వే కోడూరు) కుమారుడి వివాహ వేడుకకు హాజరైన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత శ్రీ వైయస్ జగన్‌విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు సిద్దు సుష్మా, ప్రతుల్య రెడ్డి లకు వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన శ్రీ వైయస్ జగన్

# జిల్లా కోర్టు భవన సముదాయంకు ప్రభుత్వ భూములను పరిశీలిన



రాయల్ జర్నలిజం (బాపట్ల),ఫిబ్రవరి 26 : జిల్లా కేంద్రం లో జిల్లా కోర్టు భవనాల సముదాయం నిర్మాణానికి సంబంధించి అవసరమైన ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు భవనాల సముదాయ కు సంబంధించి నిర్మాణము కోసం జిల్లా కేంద్రంలోని ఎస్టేట్ , జమ్మలపాలెం గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను ఆర్డీఓ, తహశీల్దార్ లతో కలసి గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీ ఓ పి.గ్లోరియా, తహశీల్దార్ షేక్ సలీమా,మండల సర్వేయర్, వి ఆర్ ఓ,ఏ ఆర్ ఏ లు ఉన్నారు.

# పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షలు :కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 26: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. చీరాలలోని విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి గదిని ఆయన తనిఖీ చేశారు. మాస్ కాపీయింగ్ వంటివి జరగడానికి వీలులేదన్నారు. ఆ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు 322 మందిని కేటాయించగా విద్యార్థుల హాజరుపై కలెక్టర్ ఆరా తీశారు. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు కళాశాల ప్రధానాచార్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పరీక్ష జరుగుతున్న తీరుతెన్నులను ఆయన పరిశీలించారు. పోలీసుల బందోబస్తు, భద్రత ఏర్పాట్లు, వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు.

# బాల్య వివాహాలపై అవగాహన




రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 26:
బాల్య వివాహ ముక్త్ భారత్ పురస్కరించుకొని వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై 100 రోజుల అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం తరుపున సోషల్ వర్కర్ డి. రాము మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని, దాని వల్ల కలిగే నష్ట పరిణామాల గురించి చెప్పడం జరిగింది. అదే విధంగా బాల్య వివాహాలు ఆపడానికి టోల్‌ఫ్రీ నంబర్లు అయిన 1098, 181, 100 వాటి మీద అవగాహన కల్పించి బాలల హక్కుల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డి. సరోజిని, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 40 ద్విచక్ర వాహనాలు, 4లీటర్ల నాటు సారా స్వాధీనం



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 26: శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగినదని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు, బాపట్ల ఇన్-చార్జ్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్ పర్యవేక్షణలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం తెల్లవారుజాము నుండి ఉదయం 8 గంటల వరకు పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.బాపట్ల టౌన్ సీఐ ఆర్. రాంబాబు నేతృత్వంలో, ఎస్సైలు ఎం. విజయ్ కుమార్, షేక్ నస్రీన్, 20 మంది సిబ్బందితో కలిసి రాజీవ్ గాంధీ కాలనీలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహాత్మాజీపురం గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగంపై అనుమానంతో బాయ్స్ హాస్టల్‌లో సైతం తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.వేదుళ్లపల్లి ఎస్సై పి. భాగ్యరాజు స్టూవర్టుపురం గ్రామంలో తనిఖీలు నిర్వహించగా, ఒక మహిళ ఇంట్లో 4 లీటర్ల నాటు సారా లభ్యమైంది. కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.చందోలు ఎస్సై ఎం. వెంకట శివకుమార్ తన సిబ్బందితో కలిసి స్థానిక ఎస్టీ కాలనీలో తనిఖీలు చేసి, 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.కర్లపాలెం ఎస్సై ఎస్. రవీంద్ర, తన సిబ్బందితో కలిసి కొత్త బస్టాండ్ వెనుక ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి, 5 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.పర్చూరు ఎస్సై పి. గోపి ఇందిరా కాలనీలో తనిఖీలు నిర్వహించి, 12 మోటార్ సైకిళ్లను సీజ్ చేశారు. గతంలో ఎన్‌డీపీఎస్ (చీణూూ) కేసుల్లో నిందితుల గృహాలను తనిఖీ చేశారు.యద్దనపూడి ఎస్సై డి. రత్నకుమారి, స్టేషన్ సిబ్బంది అనంతవరం ఎస్టీ కాలనీలో తనిఖీలు చేపట్టి, 7 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గంజాయి వంటి మత్తు పదార్థాల వలన కలిగే దుష్పరిణామాలు గురించి ప్రజలకు వివరించారు. వాహనదారులు ప్రతి ఒక్కరు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే ముఖ్య ఉద్దేశంతో ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో బాపట్ల టౌన్‌లో 10, రూరల్‌లో 3, చందోలులో 3, కర్లపాలెంలో 5, పర్చూరులో 12, యద్దనపూడిలో 7, మొత్తం 40 ద్విచక్ర వాహనాలను సరైన పత్రాలు లేనందున సీజ్ చేయడం జరిగిందన్నారు. వేదుళ్లపల్లి పరిధిలోని స్టూవర్టుపురంలో జరిపిన సోదాల్లో ఒక మహిళ ఇంటి వద్ద 4 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు ఇటువంటి తనిఖీలు నిరంతరం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో లేదా పట్టణాల్లో కొత్త వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నేరగాళ్లకు ఆశ్రయం కల్పించడం కూడా నేరమేనన్నారు. ప్రతి వాహనదారుడు తమ వాహనానికి సంబంధించిన సరైన ధృవపత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని, లేని పక్షంలో అనుమానాస్పద వాహనంగా భావించి సీజ్ చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు, వ్యసనాలకు దూరంగా ఉండి తమ లక్ష్య సాధనకు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఎక్కడైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసితే వెంటనే స్థానిక పోలీసులకు (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ 112కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజల రక్షణ కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.

# విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి




రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 26: విద్యార్థులు అందుబాటులోని సామాజిక, ఆర్థిక, వనరులను ఉపయోగించుకొని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని బాపట్ల జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వై. రామకృష్ణ తెలిపారు. స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి కాలేజీలో ఎంట్రాప్రెన్యుయర్‌షిప్ - స్టార్ట్ అప్ - ఆపర్చునిటీస్‌పై గురువారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిధిగా పాల్గొన్న డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ ఆఫీసర్ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ ప్రాంతాలలో వ్యాపార అవకాశాలు ఉన్న అంశాలను పరిశీలించి వాటికి సామాజిక మాధ్యమాల ద్వారా దేశ విదేశాలలో ప్రాచుర్యము కల్పించి, మార్కెటింగ్ చేయటం ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చునని తెలిపారు. ప్రభుత్వం బ్యాంకుల ద్వారా కల్పించె రుణ సౌకర్యాలు, పన్నురాయితిలను ఉపయోగించుకొని ఆర్థిక లబ్దిని పొందవచ్చునని తెలిపారు. పారిశ్రామికవేత్తలు వ్యాపార నిర్వహణ, వస్తు సేవల నాణ్యతలో నూతన పద్ధతులు, ఆర్థిక నిర్వహణ అంశాలు, ఉత్పత్తి నిర్వహణలో కొత్తదనం, అమ్మకాల నిర్వహణలో వ్యాపార ప్రకటనలు, ఈ కామర్స్ మెదలగు అంశాలు దృష్టిలో ఉంచుకొని వ్యాపారాన్ని నిర్వహించిన యెడల విజయము సాధించవచ్చునని తెలిపారు. ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కల్పిస్తున్న సౌకర్యాలు, రాయితీలు, బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయము, సబ్సిడీలను ఎలా పొందాలో వివరముగా తెలియజేశారు. కార్యక్రమంలో యంబిఎ విభాగాధిపతి డా. ఆర్. ఇమ్మానియేలు, డా. యస్. చాంద్‌బాషా, బిటెక్, యంబిఎ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీశైల గాయత్రి పీఠాధిపతిగా చల్లా రామారావుకు పట్టాభిషేకం





రాయల్ జర్నలిజం (వేటపాలెం/ శ్రీశైలం), ఫిబ్రవరి 26:
శ్రీశైలం దేవాంగ కుల ద్వితీయ గాయత్రి పీఠాధిపతిగా మండలంలోని రావూరిపేటకు చెందిన జ్యోతిర్విద్వాన్ చల్లా రామారావుకు పట్టాభిషేకం కార్యక్రమం గురువారం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగింది. శ్రీశైలంలోని ఉమా రామలింగేశ్వర దేవాంగ నిత్య అన్నదాన సత్రంలో పడవీడు గాయత్రీ పీఠం పీఠాధిపతులు చెన్న కోటిలింగమూర్తి స్వామి ఆశీస్సులుతో శ్రీశైలం గాయత్రి ద్వితీయ పీఠానికి పీఠాధిపతిగా చల్లా రామారావుకి పట్టాభిషేకం చేసి కిరీటం, నంది ధ్వజం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా సత్రం ప్రాంగణములో గణపతి పూజ, పుణ్యాహ వాచనం, పంచగవ్య ప్రాసన, శివుడు పార్వతీ చౌడేశ్వరి దేవి సహస్ర నామ అర్చన, గాయత్రి పవనం, ఆదిత్యాది నవగ్రహ మండపం అర్చన పూజాది కార్యక్రమములు జరిగాయి. తదుపరి మంగళ స్నానము, నామకరణ జరిగినవి. పడవీడు గాయత్రీ పీఠం పీఠాధిపతులు శ్రీ చెన్న కోటిలింగమూర్తి స్వామివారిచే రామారావుకి కిరీటిధరణ, నంది ధ్వజంచే పట్టాభిషేకం చేసి వారికి ఓం శ్రీ దేవల పరబ్రహ్మ స్వామి అని నామకరణం చేశారు. శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం ప్రధాన అర్చకులు మఠం శివశంకరయ్య రామారావుకి వేద మంత్రాలతో ఆశీస్సులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవంగా పురోహిత పరిషత్ ప్రతినిధులు, రాష్ట్రం నుంచి, చెన్నై నుంచి అనేకమంది దేవాంగ ప్రతినిధులు, కుల సేనాధిపతులు, ప్రజలు పాల్గొన్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఏపీలో కిడ్నీ రోగులకు ఉచితంగా డయాలసిస్.. ఒక్కొక్కరికి రూ.86వేలు, మంత్రి కీలక ప్రకటన

అమరావతి :ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో పేద కిడ్నీ రోగులకు ఉచితంగా డయాలసిస్ అందిస్తోంది. ఏడాదికి ఒక్కొక్కరికి రూ.86000 వేల వరకు ఖర్చు చేస్తోంది. అంతేకాదు గతంలో పోలిస్తే ఇప్పుడు సెషన్లు కూడా పెరిగాయి. గతంలో 40 వేలు ఉంటే.. ఇప్పుడు అది 66 వేలకు చేరింది. ఈ వివరాలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శాసనమండలిలో తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్‌లో పేద కిడ్నీ రోగులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది.. వారికి ఉచితంగా డయాలసిస్ చేస్తున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. డయాలసిస్ పేషెంట్లకు సెషన్ల సంఖ్యను గణనీయంగా పెంచామని.. గతంలో నెలకు 40 వేల సెషన్లు జరిగితే, మా ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు 66 వేల సెషన్లకు పెరిగాయన్నారు. ఒక్కో డయాలసిస్ పేషెంట్ కోసం సగటున సంవత్సరానికి రూ.86 వేలను మా ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. శాసనమండలిలో టీడీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో కిడ్నీ రోగులు 21,504 మంది ఉచితంగా డయాలసిస్ సేవలు పొందుతున్నారని వివరించారు.గత 20 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా సెకండరీ ఆసుపత్రుల్లో కొత్తగా 14 డయాలసిస్ కేంద్రాలు ప్రారంభించినట్లు మంత్రి సత్యకుమార్ తెలిపారు. మరో 11 కేంద్రాలను కూడా త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రభుత్వం కిడ్నీ రోగులకు పింఛన్ అందిస్తోందని.. అలాగే మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో మంచినీరు కలుషితం కాకుండా, డయేరియా కేసులు ప్రబలకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. డయేరియాను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. నీటి కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లీన్ చేయిస్తున్నాం. క్లోరినేషన్, బ్లీచింగ్ చేయిస్తున్నాం. మొబైల్ టెస్టింగ్ వ్యాన్స్ ఏర్పాటు చేసి టెస్టులు చేయిస్తున్నాం. జలజీవన్ మిషన్ ద్వారా సురక్షితమైన మంచినీటిని అందించేందుకు చర్యలు చేపట్టాం' అని మంత్రి తెలిపారు.మరోవైపు శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ రోగుల కోసం ఏర్పాటు చేస్తున్న తాగునీటి పథకం పూర్తయ్యిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ పథకం కోసం రూ.4,162.95కోట్లు ఖర్చు చేశారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తరఫున నాదెండ్ల సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో జల్‌జీవన్ మిషన్ కింద కేంద్రం రాష్ట్రానికి రూ.13,499 కోట్లు కేటాయించింది అన్నారు. అయితే గత ప్రభుత్వం ఈ నిధుల వినియోగించడంలో విఫలమైందన్నారు. కేంద్రం ఇచ్చిన నిధుల్లో కేవలం రూ.2,324 కోట్లు మాత్రమే వినియోగించుకుందన్నారు. కూటమి ప్రభుత్వం కొత్త పనుల కోసం ఏకంగా రూ.26 వేల కోట్లతో ప్రతిపాదనలు కేంద్రానికి పంపినట్లు తెలిపారు.

# 20 ఏళ్ల క్రితం భార్య దూరం, అన్నీ తానై కొడుకును పెంచి లండన్ పంపితే..



అమరావతి :ఏపీకి చెందిన యువకుడు లండన్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. కాకినాడ జిల్లా పెద్దాపురానికి చెందిన అభిషేక్ 2023లో ఎంబీఏ చదివేందుకు లండన్ వెళ్లారు. క్రొయిడాన్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. అయితే మంగళవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఏపీ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆస్కార్‌రావు కుమారుడు అభిషేక్. ఆయన భార్య 20 ఏళ్ల క్రితం ప్రాణాలు కోల్పోయారు.'అక్కడ ఒక్కడివే ఉండటం ఎందుకు.. ఉద్యోగం మానేసి లండన్ వచ్చెయ్ నాన్నా' అంటూ ఆ కొడుకు తండ్రితో అన్నాడు. తండ్రిని లండన్ రమ్మంటూ ఎంతో కాలంగా అడుగుతున్నాడు. కానీ ఇంతలోనే ఆ కొడుకు తండ్రికి తీరని విషాదాన్ని మిగిల్చి ప్రాణాలు కోల్పోయాడు. లండన్‌లో ప్రాణాలు కోల్పోయిన కాకినాడ జిల్లాకు చెందిన అభిషేక్‌ను తలచుకుని తండ్రి కన్నీటిపర్యంతం అయ్యారు. కాకినాడ జిల్లా పెద్దాపురానికి చెందిన ఆస్కార్‌రావు కృష్ణాజిల్లా అగిరిపల్లి పీహెచ్‌సీలో సీహెచ్‌వో (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్)గా పనిచేస్తున్నారు.ఆస్కార్‌రావు ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, ఐఎన్‌టీయూసీ తెలుగు రాష్ట్రాల కార్యదర్శిగా ఉన్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆస్కార్‌రావు సతీమణి రాధిక 2006లో ప్రాణాలు కోల్పోయారు. తండ్రి ఆస్కార్‌రావు అప్పటి నుంచి ముగ్గురు పిల్లల బాగోగులు చూసుకున్నారు.. బాగా చదివించారు. ఇద్దరు కుమార్తెలు డాక్టర్లుగా స్థిరపడ్డారు. కుమారుడు అభిషేక్ మాత్రం ఎంబీఏ చదవడం కోసం 2023లో లండన్ వెళ్లారు. అభిషేక్ చదువు పూర్తిచేసి పార్ట్‌టైం ఉద్యోగం చేస్తున్నారు.అభిషేక్ లండన్‌లోని క్రొయిడాన్ ఏరియాలో నివాసం ఉంటున్నారు. అయితే మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అగ్నిప్రమాదం జరిగింది. డుప్పాస్ హిల్స్ టెర్రాస్‌లో అభిషేక్ ఉంటున్న ఇంట్లో గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. వెంటనే గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఫస్ట్ ఫ్లోర్‌కు మంటలు, పొగ వ్యాపించింది. ఈ ఘటనలో అభిషేక్ (28) ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు గాయపడగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడినవారిలో తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన కామినేని సాయిశ్రీకర్ పరిస్థితి విషమంగా ఉందట. మరో వ్యక్తి ఎవరు, ఆయన ఆరోగ్య పరిస్థితి ఏంటన్నది తెలియాల్సి ఉంది.ఆస్కార్‌రావు సతీమణి రాధికి 2006లో అనారోగ్యంతో చనిపోయారు. అప్పటి నుంచి పిల్లల బాగోగుల్ని తండ్రి చూసుకున్నారు. తల్లి చనిపోయిన సమయంలో అభిషేక్ వయసు ఎనిమిదేళ్లు. అయితే ఆస్కార్‌రావు కుమారుడ్ని, కుమార్తెల్ని బాగా చదివించారు. అభిషేక్‌ను ఉన్నత చదువుల కోసం లండన్ పంపించారు. అభిషేక్ చదువు పూర్తిచేసి జీవితంలో స్థిరపడుతున్నాడని అనుకునేలోపు ఈ విషాదం వెంటాడింది. కుమారుడు మరణాన్ని తండ్రి ఆస్ష?కర్‌రావు తట్టుకోలేకపోతున్నారు. 'నాన్నా నువ్వు ఒంటరిగా ఉంటున్నారు.. ఒక్కడివే అక్కడ ఎందుకు.. ఉద్యోగం మానేసి లండన్ వచ్చెయ్.. నిన్ను బాగా చూసుకుంటా' అంటూ అభిషేక్ తనతో చెప్పేవాడని ఆస్కార్‌రావు కొడుకుని తలచుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. అభిషేక్ ఇక లేడన్న వార్త ఆ కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చింది. లండన్ నుంచి అభిషేక్ మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు అక్కడి తెలుగువారు, అధికారుల్ని సంప్రదిస్తున్నారు. ఉద్యోగ సంఘాల నేతగా ఉన్న ఆస్కార్‌రావును తోటి ఉద్యోగులు పరామర్శించారు.

# ఏపీలో గ్యాస్ కనెక్షన్లు ఉన్నవారికి అలర్ట్..

అమరావతి : ఏపీలో గ్యాస్ కనెక్షన్లు ఉన్నవారికి ముఖ్యమైన గమనిక. ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి. ఈ-కేవైసీ చేస్తేనే అనర్హులకు అడ్డుకట్ట వేయొచ్చంటోంది ప్రభుత్వం. అందుకే గ్యాస్ వినియోగదారులు ఈ-కేవైసీని పూర్తి చేయాలని కోరుతున్నారు. దీపం-2 పథకం లబ్ధిదారులు కూడా ఈ-కేవైసీని పూర్తి చేయాలని ప్రభుత్వం సూచించింది. అనర్హులకు అడ్డుకట్ట వేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల కోసం దీపం-2 పథకాన్ని అమలు చేస్తోంది. మహిళలకు ఏడాదికి మూడు గ్ష?్యస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తోంది. దీపం-2 పథకం కింద అర్హులకు మాత్రమే గ్యాస్ కనెక్షన్లు అందించేందుకు.. అక్రమ గ్యాస్ కనెక్షన్లకు అడ్డుకట్ట వేసేందుకు ఈ-కేవైసీని అమలు చేస్తున్నారు. గ్యాస్ కంపెనీలు యాప్‌లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. ప్రతి ఏటా గ్యాస్ వినియోగదారులు ఈ-కేవైసీ చేయాల్సిందే.. ఒకవేళ కేవైసీ చేయకపోతే సబ్సిడీ డబ్బులు జమ చేయరు. ఆయా కంపెనీలు గ్యాస్ వినియోగదారుడి ఐరిష్, వేలిముద్రతో ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేస్తారు. ప్రతి ఏటా వినియోగదారుల వివరాలను గ్యాస్ కంపెనీలు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేస్తున్నాయి. అంతేకాదు ఇంటి దగ్గరకు సిలిండర్లు డెలివరీ చేసే ఆటోవాలాల ద్వారా,నేరుగా ఏజెన్సీ దగ్గరకు వెళ్లి ఈ-కేవైసీ చేయించుకోవచ్చు.చాలామంది చనిపోయినవారు, వలస వెళ్లిన వారి పేరుతో ఉన్న గ్యాస్ కనెక్షన్ల ద్వారా గ్యాస్ సిలిండర్లు తీసుకుంటున్నారు. అలాంటి వారికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం ఈ-కేవైసీని తీసుకొచ్చింది. అప్పుడే అసలైన లబ్ధిదారుల్ని గుర్తించే అవకాశం ఉందంటున్నారు. ఆయా గ్యాస్ కంపెనీలు అందుబాటులోకి తీసుకొచ్చిన యాప్‌ల ద్వారా ఈ-కేవైసీని చేసుకోవచ్చు. ముందుగా యాప్ ఓపెన్ చేయగానే.. గ్యాస్ నంబర్ నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ వెంటనే వినియోగదారుడి వివరాలు కనిపిస్తాయి. అప్పుడు ఐరిష్ కాని వేలిముద్ర వేయగానే ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తవుతుంది. గ్యాస్ వినియోదారుడు గ్యాస్ బుక్, ఆధార్ కార్డు, లింక్ అయిన మొబైల్ నంబరు కచ్చితంగా ఉండాలి. ఒకవేళ ఆన్‌లైన్‌లో కుదరకపోతే గ్యాస్ ఏజెన్సీ దగ్గరకు వెళ్లి వేలిముద్ర వేసి ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయొచ్చు.ఏపీ ప్రభుత్వం దీపం-2 పథకానికి సంబంధించిన లబ్ధిదారులు కూడా ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించింది. లబ్ధిదారులు కూడా ఏజెన్సీలకు వెళ్లి ఈ ప్రక్రియను పూర్తిచేసి. అయితే ఇప్పటికి కొందరు ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదు. అలాంటి వారకు కూడా వెంనటే ఈ-కేవైసీ పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అప్పుడే అనర్హుల్ని గుర్తించొచ్చు అంటోంది ఏపీ ప్రభుత్వం.

# ఏపీలో సంక్షేమ పథకాలకు వార్షికాదాయ పరిమితి పెంపు.. మంత్రి స్వామి కీలక ప్రకటన

అమరావతి :ఏపీలో సంక్షేమ పథకాలకు సంబంధించి కొన్ని నిబంధనలు అమల్లో ఉన్నాయి. అందులో ముఖ్యమైన కుటుంబ వార్షికాదాయం.. అయితే ఆ వార్షికాదాయాన్ని పెంచాలనే ప్రతిపాదన ఉంది. అయితే ఈ డిమాండ్‌ను ఆర్థికశాఖ దృష్టికి తీసుకెళ్తానన్నారు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి. అలాగే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పిల్లలకు ప్రభుత్వ పథకాలు వర్తింపచేసేలా ప్రతిపాదనల్ని ప్రభుత్వ పరిశీలనకు పంపిస్తామని కూడా మంత్రి తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో వార్షికాదాయ పరిమితి పెంపుపై ప్రతిపాదిస్తామన్నారు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి. అసెంబ్లీలో మంత్రి కీలక ప్రకటన చేశారు. 'ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి.. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షికాదాయం రూ.1.22 లక్షలు కాగా.. అదే పట్టణ ప్రాంతాల్లో అయితే రూ.1.44 లక్షలుగా ఉండాలి. ఆ లోపు ఆదాయం ఉన్నవాళ్లకే పథకాలకు అర్హులు. అయితే ఈ వార్షికాదాయ పరిమితిని పెంచాలని డిమాండ్‌ను ఆర్థికశాఖ దృష్టికి తీసుకెళ్తాము' అన్నారు మంత్రి స్వామి. అలాగే భూమి విషయానికి వస్తే.. మూడు ఎకరాల మాగాణి, 10 ఎకరాల్లోపు మెట్ట భూములు ఉన్నవారు మాత్రమే పథకాలకు అర్హులు అన్నారు. అయితే ఈ నిబంధనలు మున్సిపల్ శాఖలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకే మాత్రమే పరిమితిలో సడలింపు ఉందని మంత్రి తెలిపారు.ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చాలామందికి పథకాలు అందడంలేదని ఎమ్మెల్యేలు చెప్పుకొచ్చారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్లో కూడా రూ.10 వేల కంటే ఎక్కువ వేతనం ఉన్నవారు సంక్షేమ పథకాలు పొందలేరని మంత్రి తెలిపారు. సంక్షేమ పథకాలు వారి పిల్లలకు అందడం లేదనే విషయం నిజమే అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు అందరికి అందించే అంశాన్ని ప్రభుత్వ పరిశీలనకు పంపిస్తామన్నారు మంత్రి స్వామి.2025-26కు సంబంధించి సంక్షేమ పథకాలు మొత్తం 26,138 మంది పొరుగు సేవల సిబ్బందికి కూడా అందాయని మంత్రి తెలిపారు. తల్లికి వందన పథకం 23,919మందికి, ఆటో డ్రైవర్ సేవ పథకం 1,762మందికి, సముద్ర చేపలవేట నిషేధ ఉపశమనం 457మందికి అందినట్లు చెప్పారు. అయితే పలువురు



ఎమ్మెల్యేలు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంచాలని కోరారు. మరోవైపు ప్రభుత్వ హాస్టల్స్‌లో కల్తీ నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు మంత్రి స్వామి. ఇటీవల పలు ప్రభుత్వ హాస్టల్స్‌లో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని.. కానీ సాంఘిన సంక్షేమ హాస్టల్స్‌లో ఇలాంటి ఘటనలు జరగలేదన్నారు. ఆహారం కల్తీ కాకుండా వైద్యాధికారుల్ని హాస్టల్స్‌కు మ్యాపింగ్ చేయడంతో పాటుగా తనిఖీలు క్రమం తప్పకుండా జరిగేలా చూస్తున్నామన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ఘోర అగ్ని ప్రమాదం.. బట్టల షోరూం కాలి బూడిద



హైదరాబాద్: హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు నంబర్ 36లోని మంగళగిరి బట్టల దుకాణంలో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. క్షణాల్లోనే మంటలు వ్యాపించి షోరూం పూర్తిగా దగ్ధమైంది. అయితే ప్రమాద సమయంలో సిబ్బంది ఎవరూ లేకపోవటంతో పెను ప్రమాదం తప్పింది. ప్రస్తుతం ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటల్ని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.హైదరాబాద్ నగరంలో మరో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. జూబ్లీహిల్స్‌లో రోడ్ నంబర్ 36లో మంగళగౌరి బట్టల దుకాణంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వేగంగా షోరూం మట్నత్తం మంటలు వ్యాపించి భారీగా మంటలు ఎగిసిపడుతుండటంతో ఆ ప్రాంతమంతా పొగలు వ్యాపించాయి. పక్కనే ఉన్న బిల్డింగ్‌లకు కూడా మంటలు వ్యాపిస్తున్నాయి. స్థానికుల సమాచారం మేరకు వెంటనే ఫైర్ సిబ్బందికి అక్కడకు చేరుకున్నారు. ప్రస్తుతం మంటల్ని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. షోరూం ముందు ఏర్పాటు చేసిన టెంపుల్ సెట్‌లో ముందుగా మంటలు వచ్చినట్లు తెలిసింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఇవాళ ఉదయం షోరూం తెరుస్తున్న సమయంలో అకస్మాత్తుగా నిప్పురవ్వలు చెలరేగి టెంపుల్ సెట్‌కు అంటుకున్నట్లు షోరూం సిబ్బంది తెలిపారు. టెంపుల్ సెట్ కొబ్బరి పీచు, ప్లాస్టిక్‌తో చేసింది కావటంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అనంతరం షోరూం లోపలికి కూడా మంటలు వ్యాపించి ఖరైదన బట్టలు కాలిబూడిదయ్యాయి. భవనం మొత్తం మంటలు, దట్టమైన పొగతో నిండిపోగా.. పక్క బిల్డింగ్‌లోని వాళ్లు భయాందోళనకు గురవుతున్నారు. మంటలు భారీగా ఎగిసి పడుతుండటంతో రోడ్డుపై నుండి వెళ్లే వాహనాలను ఎక్కడికక్కడ ఆగిపోవటంతో కాస్త ట్రాఫిక్ జాం ఏర్పడింది. అయితే ప్రమాదం జరిగిన సమయంలో షోరూంలో ఎవరూ లేరు. మంటలు వ్యాపించగానే సిబ్బంది అంతా బయటకు వచ్చేశారు. దీంతో ప్రాణ నష్టం తప్పింది. భారీగా ఆస్తి నష్టం మాత్రం జరిగిందని పోలీసులు చెబుతున్నారు.కాగా, హైదరాబాద్ నగరంలో వరుస అగ్ని ప్రమాదాలు కలవరపాటుకు గురిచేస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం నాంపల్లిలోని బచ్చాస్ ఫర్నీచర్ షోరూంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మట్నత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత నాంపల్లిలోని ఎఫ్ఎస్ఎల్ కార్యాలయంలోనూ ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. ఈ ఘటనలో పోలీస్ శాఖకు చెందిన కీలక ఫైల్స్, డేటా అగ్నికి ఆహుతైంది. ప్రస్తుతం ఎండాకాలం సమీపిస్తుండటంతో అగ్ని ప్రమాదాలు జరిగి అవకాశం ఎక్కువగా ఉందని.. జాగ్రత్తలు తీసుకోవాలని ఫైర్ సెప్టీ అధికారులు సూచిస్తున్నారు.

# 'మా కాశ్మీర్ బడ్జెట్ ఐఎమ్ఎఫ్ బెయిలౌట్ ప్యాకేజీ కంటే రెట్టింపు': పాకిస్థాన్‌ను చెడుగుడు ఆడుకున్న భారత్

న్యూఢిల్లీ : అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను బద్నాం చేయాలని చూసిన పాకిస్థాన్‌కు జెనీవాలో ఊహించని షాక్ తగిలింది. కాశ్మీర్ అంశంపై పాక్ చేసిన విష ప్రచారాన్ని భారత్ గణాంకాలతో, ఎన్నడూ లేని రీతిలో వ్యంగ్యాస్త్రాలతో దెబ్బ కొట్టింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి కాశ్మీర్‌లో నిర్మిస్తుంటే.. అది పాకిస్థాన్‌కు నకిలీగా కనిపిస్తోందంటేనే.. ఆ దేశ మానసిక స్థితిని అర్థం చేసుకోవచ్చని భారత ప్రతినిధి అనుపమ సింగ్ విమర్శించారు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి 61వ సెషన్‌లో భారత్ మరోసారి పాకిస్థాన్‌ను ఉతికి ఆరేసింది. జమ్మూ కాశ్మీర్ అభివృద్ధిపై ఇస్లామాబాద్ చేస్తున్న దుష్ప్రచారాన్ని భారత ప్రతినిధి అనుపమ సింగ్ ధీటుగా తిప్పికొట్టారు. పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలు వింటుంటే ఆ దేశం ఏదో భ్రమల్లో, 'లా-లా ల్యాండ్'లో బతుకుతున్నట్లు అనిపిస్తోందని ఆమె ఎద్దేవా చేశారు. అక్కడితో ఆగకుండా మా జమ్మూ కాశ్మీర్ బడ్జెట్ మీ ఐఎమ్ఎఫ్ బెయిలౌట్ ప్యాకేజీ కంటే రెట్టింపు అని చెప్పి అందరి ముందు పరువు తీసేశారు.

**మా అభివృద్ధి.. మీ అప్పుల ప్యాకేజీ కంటే ఎక్కువ!**

జమ్మూ కాశ్మీర్ పురోగతిని చూసి పాకిస్థాన్ అసూయతో రగిలిపోతోందని అనుపమ సింగ్ ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా ఆర్థిక అంశాలను ప్రస్తావిస్తూ పాక్‌ను చెడుగుడాడుకున్నారు. "జమ్మూ కాశ్మీర్ అభివృద్ధి కోసం కేటాయించిన




వార్షిక బడ్జెట్.. పాకిస్థాన్ ఇటీవల అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) నుంచి అడుక్కున్న బెయిలౌట్ ప్యాకేజీ కంటే రెండు రెట్లు ఎక్కువ" అని ఆమె పేర్కొన్నారు. ఇది వినేందుకు పాకిస్థాన్‌కు కష్టంగా ఉండొచ్చు కానీ.. అదే వాస్తవమని స్పష్టం చేశారు.ఇదీ చూడండి: 'పవిత్ర రంజాన్ మాసంలో అఫ్గాన్‌పై దాడులా?': పాకిస్థాన్ తీరుపై మండిపడ్డ భారత్

**ఓఐసీపై తీవ్ర ఆగ్రహం..**

పాకిస్థాన్ ప్రచారానికి మద్దతు పలుకుతున్న ఇస్లామిక్ సహకార సంస్థ (ఓఐసీ) వైఖరిని కూడా భారత్ తప్పుబట్టింది. పాకిస్థాన్ ఇచ్చే తప్పుడు సమాచారానికి ఓఐసీ ఒక 'ఎకో ఛాంబర్'లా మారిపోయిందని విమర్శించింది. ఇతర దేశాల వేదికలను వాడుకుని భారత్‌పై బురద జల్లడం పాక్‌కు అలవాటుగా మారిందని ధ్వజమెత్తింది. అలాగే జమ్మూ కాశ్మీర్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియలపై పాక్ చేసిన విమర్శలకు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. "సివిలియన్ ప్రభుత్వాలు కనీసం తమ పదవీ కాలాన్ని కూడా పూర్తి చేసుకోలేని దేశం నుంచి.. ప్రజాస్వామ్యం గురించి పాఠాలు వినాల్సిన అవసరం మాకు లేదు" అని అనుపమ సింగ్ ఎద్దేవా చేశారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాశ్మీర్ ప్రజలు భారీ ఎత్తున ఓటు వేయడమే.. వారు ఉగ్రవాదాన్ని తిరస్కరించారని చెప్పడానికి నిదర్శనమని తెలిపారు.

**ఆక్రమణలు వదలండి.. అంతర్గత సంక్షోభం చూసుకోండి!**

జమ్మూ కాశ్మీర్ అనేది భారత్‌లో విడదీయలేని భాగమని, 1947లో జరిగిన విలీనం పూర్తిగా చట్టబద్ధమని భారత్ పునరుద్ఘాటించింది. ప్రస్తుతం ఉన్న ఏకైక వివాదం.. పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించుకున్న భారత భూభాగాలను ఖాళీ చేయడమేనని స్పష్టం చేసింది. అంతర్జాతీయ వేదికలపై ప్రగల్భాలు పలకడం మానేసి, పాకిస్థాన్ తన దేశంలో ముదురుతున్న ఆర్థిక, అంతర్గత సంక్షోభాలను పరిష్కరించుకుంటే మంచిదని హితవు పలికింది.

# నగరంలో పాడ్ ట్యాక్సీలు.. మెట్రో ట్రైన్లను కనెక్ట్ చేస్తూ, ఈ మార్గాల్లోనే..!




హైదరాబాద్: నగరవాసులకు తీపి కబురు. నగరంలో మరో హైటెక్ రవాణా వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం ఆర్టీసీ బస్సులు, మెట్రోలు, ఆటోలు, ర్యాపిడో వంటి బైక్‌ల ద్వారా ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. త్వరలోనే విదేశాల్లో మాదిరిగా పాడ్ ట్యాక్సీలు అందుబాటులోకి రానున్నాయి. మెట్రో స్టేషన్లను కనెక్ట్ చేస్తూ ఈ ట్యాక్సీలు నడపనున్నారు.హైదరాబాద్ నగరవాసులకు గుడ్‌న్యూస్. త్వరలో పాడ్ ట్యాక్సీలు అందుబాటులోకి రానున్నాయి. మెట్రో ట్రైన్లను కనెక్ట్ చేస్తూ.. పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ (పీఆర్‌టీ) పేరిట ప్రభుత్వం ఈ ట్యాక్సీలు తీసుకురానుంది. మెట్రోరైలు స్టేషన్ల నుంచి ప్రయాణికులు తొందరగా తమ గమ్యస్థానం చేరేందుకు ఈ పాడ్ ట్యాక్సీలను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలోనే చేపట్టాలనేది ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్(డీబీఎఫ్‌వోటీ) విధానంలో సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల అధ్యయనానికి కన్సల్టెంట్ ఎంపిక చేయనున్నారు. అందు కోసం హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్(ఆర్ఎఫ్‌పీ) నోటిఫికేషన్ జారీ చేసింది.ప్రస్తుతం నగరంలో దాదాపు 5 లక్షల మంది ప్రయాణికులు మెట్రోలను ఆశ్రయిస్తున్నారు. నగరం ఓ మూల నుంచి మరో మూలకు త్వరగా చేరుకునేందుకు మెట్రో బెస్ట్ ఆప్షన్ అయింది. అయితే మెట్రో దిగిన తర్వాత తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు బస్సులు, ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఇవి అన్ని చోట్ల అందుబాటులో ఉండటం లేదు. ఉన్నా డబ్బులు ఎక్కువగా డిమాండ్ చేస్తున్నారు. దానికి తోడు ట్రాఫిక్‌లో నరకం. ఈ ఇబ్బందులను తొలగించేందుకు.. మెట్రో స్టేషన్ల నుంచి రోడ్ల మీదకు రావాల్సిన అవసరం లేకుండా నేరుగా పాడ్‌ట్యాక్సీల ద్వారా గమ్యస్థానాలను చేరుకునేలా వినూత్న రవాణా వ్యవస్థ ప్రవేశపెట్టేందుకు సర్కార్ రెడీ అయింది.ముందుగా.. రాయదుర్గం-కూకట్‌పల్లి, రాయదుర్గం-హైటెక్‌సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మెట్రో స్టేషన్లు, నాలెడ్జి సిటీ, సెక్రటేరియట్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. పాడ్ ట్యాక్సీలు పూర్తిగా ఆటోమేటెడ్, డ్రైవర్ లేకుండా నడుస్తాయి. ఎలివేటెడ్ ట్రాక్‌లపై నడిచే ఈ ట్యాక్సీలు..గంటకు గరిష్ఠంగా 40 కి.మీ. వేగంతో ప్రయాణిస్తాయి. ప్రతి పాడ్ ట్యాక్సీలో 6 నుంచి 8 మంది ప్రయాణించవచ్చు. గంటకు 10వేల మందిని చేరవేసే సామర్థ్యం ఉంటుంది. బ్యాటరీ లేదా విద్యుత్తు వినియోగంతో ఎలాంటి కాలుష్యం సమస్య తలెత్తదు. మెట్రో స్టేషన్‌లో దిగడానికి కంటే ముందు పాడ్‌ట్యాక్సీని బుక్ చేసుకోవడం ద్వారా సమయా ఆదా అవుతుంది. ఇలాంటి రవాణా వ్యవస్థ ప్రస్తుతం ముంబైలో పట్టాలెక్కుతుండగా.. త్వరలోనే హైదరాబాద్ నగరంలోనూ అందుబాటులోకి రానుంది.

# రోడ్డెక్కనున్న మహిళా సంఘాల బస్సులు, ఇక టెన్షన్ ఫ్రీ జర్నీ





హైదరాబాద్: ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్. త్వరలోనే ఎలాంటి రద్దీ లేకుండా టెన్షన్ ఫ్రీ జర్నీ చేయట్నచ్చు. ఈ మేరకు ఆర్టీసీకి కొత్త బస్సులు అందుబాటులోకి రానున్నాయి. మహిళా సంఘాల సమాఖ్యల నుంచి ఆర్టీసీ అద్దె ప్రతిపాదికన బస్సులను తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఈ బస్సులను నడుపుతుండగా.. 200 బస్సులు రోడ్డెక్కేందుకు సిద్ధమయ్యాయి.తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోంది. రాష్ట్రంలోని కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయటమే లక్ష్యంగా వారి కోసం ప్రత్యేకంగా పథకాలు అమలు చేస్తోంది. ఇప్పటికే మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్‌బంక్, ఆహార పరిశ్రమలు ఏర్పాటు చేయించింది. ఇందిరా మహిళా శక్తి పథకం కింద పొదుపు సంఘాల డబ్బులతో టీజీఎస్‌ఆర్టీసీ భారీగా బస్సులను సమకూర్చుకుంటోంది. గతేడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.ప్రస్తుతం 152 బస్సులను మహిళా సంఘాల సమాఖ్యలు ఆర్టీసీకి అద్దెకిచ్చారు. ఆయా బస్సులకు డ్రైవర్లు, కండక్టర్లను ఆర్టీసీనే సమకూర్చింది. ఒక్కో బస్సుకు ఆర్టీసీ నెలకు రూ.69,468 చొప్పున అద్దె చెల్లిస్తోంది. తాజాగా మరో కొన్ని బస్సులు రోడ్డెక్కేందుకు సిద్ధమయ్యాయి. 200 బస్సులకు బాడీ బిల్డింగ్ పూర్తయ్యి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. మరో 248 బస్సులు వచ్చే (మార్చి) నెలాఖరునాటికి సిద్ధం అవుతాయని చెబుతున్నారు. ఇప్పటికే తిరుగుతున్న బస్సులకు తోడు.. సిద్ధంగా ఉన్న 200 బస్సుల్ని వీలైనంత తొందరగా ప్రారంభించాలని ఆర్టీసీ భావిస్తోంది. సర్కార్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ఈ బస్సులను రోడ్డెక్కించే ఛాన్స్ ఉంది. గతేడాది ప్రవేశపెట్టిన 152 బస్సులకు పైలట్ ప్రాజెక్టు కింద మహబూబ్‌నగర్, కరీంనగర్, వరంగల్ జిల్లాలను ఎంపిక చేశారు. మహిళా సంఘాల నుంచి రుణాలు తీసుకున్న నేపథ్యంలో ఈ బస్సుల్ని ఆయా సంఘాలకు ఆర్టీసీ హైపోథికేషన్ చేయించింది.గతంలో ప్రైవేటు వ్యక్తుల నుంచి బస్సులను అద్దెకు తీసుకొని ఆర్టీసీ సంస్థ నిర్వహించేది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించేందుకు మహాలక్ష్మి పథకం అమలు చేశారు. దీంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. జిల్లా బస్సుల్లో అయితే కాలు పెట్టేందుకు కూడా జాగా ఉండటం లేదు. దీంతో ఆర్టీసీకి అదనపు బస్సుల అవసరం ఏర్పడింది. మహిళా సంఘాల ద్వారా బస్సులు సమకూరడంతో ఆర్టీసీపై ప్రస్తుతం ఒత్తిడి తగ్గింది. ప్రయాణికులు కూడా టెన్షన్ ఫ్రీ జర్నీ చేస్తున్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఆర్టీసీకి 600 బస్సులు అద్దెకు ఇవ్వాలనేది టార్గెట్‌గా పెట్టుకున్నారు. తొలివిడతలో 152 బస్సులు మంజూరు చేయగా.. మిగతా 448 బస్సులు కూడా ఇవ్వాలని సెర్ప్ నిర్ణయించింది. తాజాగా 200 బస్సులు అందుబాటులోకి వస్తుండగా. మిగిలిన బస్సులు సైతం రోడ్డెక్కనున్నాయి.

# అర్హత లేకున్నా కంటి వైద్యం.. చూపు కోల్పోయిన మహిళ, ఫేక్ డాక్టర్ అరెస్టు



నల్గొండ :జిల్లా మిర్యాలగూడలో అర్హత లేకున్నా కంటి వైద్యం చేస్తున్న ఫేక్ డాక్టర్లను పోలీసులు అరెస్టు చేశారు. డిగ్రీ విద్యార్హత కూడా లేకున్న వైద్యం చేస్తూ.. ఓ మహిళ చూపు కోల్పోయేందుకు కారణమైన వికాస్ కుమార్ అనే వ్యక్తితో పాటు మరో నలుగురు ఫేక్ డాక్టర్లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.తెలంగాణలో మెడికల్ మాఫియా రెచ్చిపోతుంది. డబ్బు సంపాదనే లక్ష్యంగా చాలా మంది ఫేక్ డాక్టర్లు పుట్టుకొస్తున్నారు. కాసుల కోసం కక్కుర్తి పడుతూ ప్రజల ప్రాణాలు లెక్కచేయకుండా అర్హత లేకున్నా వైద్యం చేస్తున్నారు. తాజాగా.. నల్గొండ జిల్లాలో మహిళకు కంటి వైద్యం చేసిన ఫేక్ డాక్టర్ ఆమె చూపు పోయేందుకు కారణమయ్యాడు. మహిళ ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు సదరు ఫేక్ డాక్టర్‌ను అరెస్టు చేసి జైలుకు పంపించారు. అనంతరం కంటి ఆసుపత్రులపై దాడులు నిర్వహించిన పోలీసులు.. విద్యార్హత లేకున్నా కన్సలెంట్ వైద్యుల పేరిట ఆస్పత్రులు నిర్వహిస్తున్న మరో నలుగురిని సైతం అదుపులోకి తీసుకున్నారు.మిర్యాలగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పజ్జూరి వికాస్ కుమార్ అనే వ్యక్తి స్థానిక డాక్టర్స్ కాలనీలో ఐదేళ్లుగా మహాలక్ష్మి ఐ క్లినిక్‌ను నిర్వహిస్తున్నాడు. కనీసం డిగ్రీ కూడా చదవని వికాస్.. ఓ కన్సల్టెంట్ డాక్టర్ పేరు, సర్టిఫికెట్‌ను చూపిస్తూ తానే డాక్టర్‌గా మారిపోయి రోగులకు వైద్యం చేస్తున్నాడు. ఈ క్రమంలో గత ఏడాది పట్టణానికి చెందిన బైరెడ్డి పద్మ మహాలక్ష్మి కంటి ఆస్పత్రికి పరీక్ష కోసం వెళ్లగా.. ఆమెకు సర్జరీ చేసి కుడి కంటిలో శుక్లాలు తొలగించాడు. అయితే సర్జరీ చేసిన తర్వాతి రోజే పద్మ కంటి చూపు మసకబారింది.. ఆ తర్వాత పూర్తిగా కంటిచూపు కోల్పోయింది. దీంతో బాధితురాలు పోలీసులకు, వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. వికాస్ అసలు డాక్టరే కాదని గుర్తించారు. అర్హత లేకున్నా వైద్యం చేస్తున్నట్లు గుర్తించి వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అలాగే మెడికల్ కౌన్సిల్ అధికారుల ప్రత్యేక తనిఖీలో డాక్టర్స్ కాలనీలోని శ్రీమహాలక్ష్మి, అన్నపూర్ణ, రఫా ఐ క్లినిక్, శాలిని, యశస్వి క్లినిక్‌లలో కన్సల్టెంట్ డాక్టర్ల పేరిట విద్యార్హతలేని వ్యక్తులు డాక్టర్లుగా చెలామణి అవుతున్నట్లు గుర్తించి వారి వివరాలను పోలీసులకు అందించారు. ఈ మేరకు ఆయా క్లినిక్‌లను నిర్వహిస్తున్న వల్కీ శ్రీను, బాణావత్ శివకోటేశ్వరరావు, వెంకటేశ్, గడ్డం నాగరాజులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# సైబర్ వలలో సురవరం సుధాకర్‌రెడ్డి సతీమణి.. రూ.10.91 లక్షలు కొట్టేసిన కేటుగాళ్లు



హైదరాబాద్: సీపీఐ దివంగత నేత సురవరం సుధాకర్‌రెడ్డి భార్య విజయలక్ష్మి సైబర్ నేరగాళ్ల చేతిలో చిక్కి మోసపోయారు. ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో కేటుగాళ్ల వల విసరగా.. రూ.10.91 లక్షలు పోగొట్టుకున్నారు. దీంతో ఆమె సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. అయితే ఆమె బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగం కావటం గమనార్హం.సైబర్ మోసగాళ్లు రెచ్చిపోతున్నారు. రకరకాల పద్దతుల్లో వల విసిరితూ అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు. అయితే వీరి వలలో సామాన్యులే కాకుండా ఉన్నత విద్యావంతులు, వర్గాలకు చెందిన వారు కూడా ఉంటున్నారు. కొద్ది రోజుల క్రితం సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ సైబర్ మోసానికి గురైన సంగతి తెలిసిందే. స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ఆమె నుంచి రూ.కోట్లు కొట్టేశారు. బంగారం సైతం తాకట్టు పెట్టి ఆమె పెట్టుబడులు పెట్టింది. తాజాగా.. సీపీఐ దివంగత నేత సురవరం సుధాకర్‌రెడ్డి సతీమణి సైతం సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయారు.సోషల్ మీడియాలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేరుతో వచ్చిన ఫేక్ పెట్టుబడుల వీడియో ప్రకటన చూసి ఆయన భార్య బీవీ విజయలక్ష్మి రూ.10.91 లక్షలు పోగొట్టుకున్నారు. ఆ వెంటనే సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విజయలక్ష్మి బ్యాంకు ఉద్యోగిగా పదవీ విరమణ చేయటం గమనార్హం. గతేడాది డిసెంబరులో సామాజిక మాధ్యమాల్లో నిర్మలా సీతారామన్ పేరుతో ఒక పెట్టుబడి ప్రకటన చూశారు. సెబీ ఆధ్వర్యంలో ట్రేడింగ్‌లో పెట్టుబడులకు అవకాశముందని నమ్మించారు. క్వాంటాపల్స్ సంస్థ ఇందుకు సేవలు అందిస్తోందని చెబుతూ ప్రకటన కింద ఉన్న లింక్ ఉంచారు. విజయలక్ష్మి లింక్ మీద క్లిక్ చేయగా.. ఆర్థిక సలహాదారు ఆదిత్య సుబ్రహ్మణ్యం పేరుతో వాట్సాప్‌లో విజయలక్ష్మికి ఒకరు పరిచయమయ్యారు.అతడు చెప్పినట్లు చేస్తూ ఒక యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్న విజయలక్ష్మి ముందుగా ఎంట్రీ ఫీజు కింద రూ.13 వేలు చెల్లించారు. అనంతరం పెట్టుబడుల పేరుతో ఈ ఏడాది జనవరి 30న రూ.1.99 లక్షలు బదిలీ చేయించుకున్నారు. ఆ తర్వాత యూకే నుంచి ఆడంస్మిత్ పేరుతో మరో వ్యక్తి సంప్రదించి మొత్తం 32 వేల డాలర్లు అందాయని.. వెరిఫికేషన్ పేరుతో ఆమెకు చెందిన ఎస్‌బీఐ అకౌంట్ వివరాలు అడిగారు. అనంతరం అదనంగా మరో రూ.1.80 లక్షలు కూడా వసూలు చేశారు. కొద్దిసేపటి తర్వాత ట్రాన్సక్షన్ క్యాన్సిల్ అయిందని చెబుతూ మళ్లీ డబ్బులు పంపాలని కోరారు. ఇలా ఫిబ్రవరి 13వ తేదీ వరకు పలు ధపాలుగా మొత్తం రూ.10.91 లక్షలు వసూలు చేశారు. పెట్టుబడి రిటర్న్ ఇవ్వకుండా పదేపదే డబ్బు అడగడంతో ఆమె మోసపోయాని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# తిరుమలలో భక్తులకు ఉచితంగా బస్సు ప్రయాణం.. టైమింగ్స్, బస్టాప్‌లు సహా వివరాలివే




అమరావతి :తిరుమలలో భక్తుల కోసం ఉచిత బస్సు సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. శ్రీవారి ధర్మ రథాలు కొండపై భక్తుల సేవలో కొనసాగుతున్నాయి. ప్రతి రోజూ 300 ట్రిప్పులు అందుబాటులో ఉంటాయి.. రోజుకు 60వేలమంది భక్తులు ఈ సేవల్ని ఉపయోగించుకుంటున్నారు. భక్తులు ట్యాక్సీలకు డబ్బులు ఖర్చు చేయకుండా ఉచితంగానే ఈ బస్సుల్లో ప్రయాణం చేయొచ్చు. ఈ మేరకు టీటీడీ కొత్తగా డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేసింది.తిరుమలలో భక్తుల సౌకర్యార్థం టీటీడీ నిర్వహిస్తున్న శ్రీవారి ధర్మ రథాలు (ఉచిత బస్సు సేవలు) డిజిటల్ డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటుతో మరింత ప్రజాదరణ పొందుతున్నాయి. బస్సులు వచ్చే సమయాన్ని భక్తులు ముందుగానే తెలుసుకునేలా డిజిటల్ డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల వేచిచూసే సమయం తగ్గి, ఉచిత రవాణా సేవలను విస్తృతంగా వినియోగిస్తున్నారు. ప్రస్తుతం తిరుమలలో మొత్తం 12 ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులు ఈ సేవలో ఉన్నాయి. రోజుకు సగటున 300 ట్రిప్పులు నిర్వహిస్తూ, ఒక్కో ట్రిప్పు సుమారు 6.5 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తోంది. ఈ విధానం దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాల్లో భక్తుల కోసం ప్రత్యక్ష బస్సు సమాచారం అందించే తొలి సాంకేతిక ప్రయోగంగా నిలుస్తోంది.బస్సుల ప్రత్యక్ష స్థానం, వచ్చే సమయాన్ని డిజిటల్ డిస్ప్లే ద్వారా భక్తులకు తెలియజేయడంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. రోజుకు సుమారు 60 వేల మంది భక్తులు ఈ ఉచిత బస్సు సేవలను వినియోగిస్తూ సౌకర్యవంతంగా ప్రయాణిస్తున్నారు. గతంలో ఉచిత బస్సు వచ్చే సమయం ముందుగా తెలియకపోవడంతో భక్తులు ప్రైవేట్ ట్యాక్సీల్లో ప్రయాణించేందుకు మొగ్గు చూపేవారు. దీంతో ట్యాక్సీ డ్రైవర్లు భక్తుల నుండి అధిక ధరలను వసూలు చేసేవారు. ఈ సమస్యను గుర్తించిన టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి ప్రత్యేక చొరవ తీసుకుని తిరుమలలోని 20 బస్టాప్‌లలో బస్సుల ప్రత్యక్ష సమయం తెలిసేలా డిజిటల్ డిస్ప్లే బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఇందుకుగాను హైదరాబాద్ కు చెందిన బి.ఎస్.టెక్నోట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డిజిటల్ బోర్డులను విరాళంగా అందివ్వగా, ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తోంది. ఈ విధానం అమలు చేసినప్పటి నుండి బస్టాప్ వద్దకు వచ్చిన భక్తులకు బస్సు వచ్చే సమయం ప్రత్యక్షంగా తెలియడం, 10 నిమిషాల లోపే బస్సులు రావడంతో భక్తులు ఉచిత బస్సు సేవలను విరివిగా వినియోగించుకుంటున్నారు. భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ సౌకర్యం ఎంతో ఉపయోగరంగా ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం ద్వారా ఇంధన వినియోగం తగ్గడంతో పాటు కాలుష్య నియంత్రణకు కూడా ఈ సౌకర్యం దోహదపడుతోంది. అదేవిధంగా తిరుమలలో వాహన రద్దీని తగ్గించి కాలుష్య నియంత్రణ దిశగా పటిష్టమైన ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడానికి, భక్తులకు సౌకర్యవంతమైన, పర్యావరణ హితమైన రవాణా అందించాలనే లక్ష్యంతో టీటీడీ ఈ విధానాన్ని మరింత విస్తృతంగా అమలు చేసే దిశగా చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం రాత్రి 9 నుండి ఉదయం 5 ఐదు గంటల వరకు ఈ ఎలక్ట్రిక్ బస్సులు 60 ట్రిప్పులు తిరుగుతుండగా భక్తుల సౌకర్యార్థం అదనంగా మరో 20 ట్రిప్పులను పెంచనున్నారు. అదే విధంగా రాబోయే రోజుల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా అదనంగా మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ఇంటి నుంచి పారిపోయిన బాలుడిని అలిపిరి చెక్‌పాయింట్ వద్ద టీటీడీ భద్రతా సిబ్బంది గుర్తించి, తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. తెలంగాణ రాష్ట్రం ఘట్‌కేసర్‌కు చెందిన లావేటి రఘునందన్, మానస దంపతుల కుమారుడు లావేటి సుజిత్ కుమార్ ఫిబ్రవరి 14న ఇంటి నుంచి పారిపోయి తిరుపతికి చేరుకున్నాడు. అలిపిరి చెక్‌పాయింట్ వద్ద మంగళవారం అనుమానాస్పదంగా ఉన్న బాలుడిని గమనించిన టీటీడీ భద్రతా సిబ్బంది వెంటనే అతని వివరాలను సేకరించి, తల్లిదండ్రులను సంప్రదించి సమాచారం అందించారు. అనంతరం బుధవారం బాలుడిని వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. తమ కుమారుడు క్షేమంగా దొరకడంతో కుటుంబ సభ్యులు టీటీడీ అధికారులకు, భద్రతా సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# From Kurkuri Bhindi To Dhokla: Who Is Reena Pushkarna? The Chef Behind PM Modi's Special Menu In Israel

Prime Minister Narendra Modi's visit to Israel included a special private dinner hosted by Israeli Prime Minister Benjamin Netanyahu in Jerusalem. The dinner was not just a formal meeting but also a cultural exchange that reflected warmth and mutual respect between the two nations.The meal was prepared at the historic King David Hotel, where chefs designed a menu inspired by traditional Indian cuisine. The focus remained on simple, vegetarian dishes that matched Prime Minister Modi's dietary preferences while also following strict kosher food rules in Israel.Reena Pushkarna is one of the most well-known Indian chefs and restaurateurs in Israel. Often called Israel's "curry queen," she has played a key role in introducing authentic Indian flavours to Israeli diners for decades.Born into the family of an Indian Army colonel, she moved to Israel and built a strong reputation through her restaurants in Tel Aviv. Over the years, she has become a cultural ambassador of Indian cuisine in the country.During Prime Minister Narendra Modi's visit to Israel, Reena Pushkarna was closely associated with the Indian menu planning. She is widely recognised as the chef who helped design and guide the preparation of the Prime Minister's vegetarian dinner in Jerusalem. Her deep understanding of Indian spices, regional dishes and kosher food rules made her an important part of the culinary arrangements.The dinner menu reflected simplicity and authenticity, keeping in mind PM Modi's vegetarian food preferences and Israel's kosher regulations. The carefully curated menu included:The dishes represented different regions of India - from North Indian lentil-based comfort food to South Indian idli-sambhar and Gujarati snacks like dhokla and khandvi. The menu was designed to be light, nutritious and easy to digest, while still offering rich Indian flavours.The entire dinner was vegetarian, keeping in mind Prime Minister Modi's well-known food habits. A vegetarian menu also made it easier to follow kosher food rules, which guide food preparation in Jewish tradition.Kosher laws place strict restrictions on mixing meat and dairy products. By choosing vegetarian dishes, chefs were able to avoid such complications and create a menu that suited both Indian tastes and Israeli dietary requirements.Vegetarian Indian cuisine also offers a wide range of flavours using spices, lentils and vegetables, making it ideal for a formal diplomatic dinner.Reena Pushkarna's journey goes beyond serving dignitaries. In 2014, she and her team prepared nearly 400 kilograms of biryani for over 2,000 Israeli soldiers near the Gaza border, showing solidarity and community support.In 2017, during PM Modi's historic Israel visit, she once again came into the spotlight for her culinary role.Her restaurant in Tel Aviv has also been part of history. It served as a venue during the Norway-mediated talks between Israeli and Palestinian representatives in 1993, which later contributed to a peace accord.In 2023, Droupadi Murmu. This award is the highest recognition given to overseas Indians for their exceptional contribution abroad. The Indian diaspora in Israel celebrated her achievement proudly.Reena Pushkarna's story shows how food can become a powerful bridge between nations. From cooking for soldiers to preparing meals for world leaders, she has represented Indian culture with pride. Her role in planning PM Modi's dinner menu in Israel once again highlighted her importance as a culinary


# No Relief For Delhi Residents As Air Quality Remains 'Poor'; Minimum Temperature Drops To 12°C



The residents of Delhi get to take no sign of relief as the national capital woke up to a slightly warmer morning on Thursday as the minimum temperature settled at 12.6 degrees Celsius.According to the India Meteorological Department (IMD), this is just 0.1 degree above the normal temperature for this time of the season.The weather in the national capital remained comfortable in the early hours, offering a pleasant start to the day for residents.The IMD has predicted that the maximum temperature in Delhi is expected to reach around 31 degrees Celsius during the day. With clear skies and bright sunshine, the afternoon is likely to feel warm, though not extreme.The changing temperature indicates that the city is gradually moving towards warmer days as the season shifts.Humidity levels were recorded at 86 percent at 8:30 am on Thursday. High humidity in the morning can make the weather feel slightly sticky or uncomfortable for some people, even when temperatures are moderate.hile the weather remained pleasant, Delhi's air quality continued to be a concern. At 9 am on Thursday, the Air Quality Index (AQI) was recorded at 201, placing it in the "poor" category, according to data from the Central Pollution Control Board (CPCB).Air quality in the poor category can cause breathing discomfort for people with respiratory problems and may affect overall health if exposure continues for long periods.

# Who Is NCERT Director Dinesh Saklani? In Spotlight After SC Bans Class 8 Judiciary Chapter; What Is His Salary

The Supreme Court strongly criticised the controversial reference to "corruption in the judiciary" in a Class 8 NCERT Social Science textbook. The court said the matter is serious and cannot be closed simply by removing the content or issuing an apology.Chief Justice of India Surya Kant made it clear that accountability must be fixed and those responsible must be identified. He said the book had already reached the public and its impact could not be ignored.The court observed that just withdrawing the passage or saying sorry would not solve the problem. It pointed out that once the book is printed and circulated, it influences not only students but also teachers, parents and society.Even though the government's lawyer said only a limited number of copies had been distributed, the court said the number of copies does not reduce the seriousness of the issue.The bench said school textbooks play an important role in shaping young minds. Presenting a negative or one-sided view about the judiciary to students could affect their thinking and trust in institutions.The court stressed that children must be taught balanced and responsible content. It added that criticism of institutions is allowed, but it must be fair, honest and not misleading.The Chief Justice said the passage did not appear to be written with good intent. He said the court needs to know how such content was approved and who allowed it to be included in a school textbook.The bench stated that the matter will not be closed until it is satisfied that responsibility has been fixed.The court also noted that the textbook failed to mention the important role of the judiciary in protecting citizens' rights and ensuring justice. It pointed out that courts have taken several steps to improve access to justice and fight corruption in public life.According to the bench, ignoring these positive contributions and presenting only negative




aspects creates an unfair narrative.The Supreme Court warned that if disrespect towards the judiciary is spread deliberately, it could amount to criminal contempt. The bench stressed that maintaining the dignity of the judiciary is essential for the functioning of democracy.The court directed authorities to immediately stop distribution of the textbook. It also ordered that all physical copies be seized and the online version removed from public access.The bench said it will also examine whether the apology issued by the authorities was genuine.The Supreme Court issued show-cause notices to senior officials, including the NCERT Director and the Education Department Secretary. They have been asked to explain how the content was approved and what action has been taken.The court said the hearing will continue until it receives satisfactory answers and identifies those responsible for the controversial content.Dinesh Prasad Saklani is the current Director of the National Council of Educational Research and Training (NCERT), the body responsible for preparing school textbooks and advising the government on curriculum matters.A historian by profession, Saklani is a professor at HNB Garhwal University in Uttarakhand and has served in the field of education and research for many years.He was appointed as NCERT Director for a five-year term and has been associated with several academic and curriculum development projects. NCERT functions under the Ministry of Education and its textbooks are widely used in CBSE schools and adopted by many state boards across India. Saklani is now in the spotlight after the Supreme Court issued a show-cause notice over the controversial Class 8 textbook chapter on the judiciary.According to information available on the Ministry of Education's official website, the NCERT Director is entitled to a fixed monthly salary of ?2,10,000 along with a special allowance of ?11,250. The post is considered a senior administrative role and is filled on a tenure basis. Typically, the appointment is for a period of up to five years or until the individual reaches the age of 65, whichever comes earlier.In 2024, Dinesh said that there is not need to teach kids about riots. He said that including detailed accounts of riots in school textbooks may not have a constructive effect on students. Speaking about revisions made to chapters related to events such as the Gujarat riots and the Babri Masjid demolition, he explained that the aim of school education should be to shape responsible and positive citizens.In an interview with PTI, Saklani questioned the need to teach about riots in classrooms, saying that education should focus on building confidence and harmony rather than exposing young minds to content that could leave them disturbed or negative.

# Lookout Notice On Telugu YouTube Naa Anveshana: What's Up?





It is already known that noted Telugu YouTuber Naa Anveshana had been under the police jurisdiction for a long time now. A police case was filed against him for belittling the Hindu community and its belief system.Now, lookout notices have been issued against Anvesh in connection with a case registered last year following a complaint by actress and activist Karate Kalyani.The complaint was filed at the Panjagutta police station, alleging that Anvesh made controversial and objectionable remarks on social media that hurt religious sentiments.Based on her complaint, the police registered a case against him under relevant sections of the law. At the time, authorities began an investigation into the video content he had shared online. According to officials, the video allegedly contained statements that were considered offensive to devotees and sparked criticism from certain groups.Recently, as part of the ongoing investigation, police issued lookout notices against Anvesh. A lookout notice is generally issued to alert immigration authorities to track or detain a person of interest if they attempt to enter or leave the country.Anvesh, who hails from Visakhapatnam, is currently residing abroad and continues to run his YouTube channel. With the issuance of the lookout notice, authorities are expected to take further steps depending on his response and legal proceedings in the case.Police officials have not yet disclosed additional details, stating that the investigation is still in progress.

# How Trump Stopped India from Eliminating Pakistan PM Shehbaz!


United States, president, Donald Trump is never short of entertainment and he is back at it as he publicly claimed that he stopped the war between India and Pakistan. Here is a look at the latest comment made by Trump, which has grabbed the attention over.US President Donald Trump has said that Pakistan Prime Minister Shehbaz Sharif told him that 35 million people would have died if it were not for his intervention in stopping the war between India and Pakistan.In his over 100-minute-long State of the Union address on Tuesday, Trump repeated his claim that he had helped prevent what could have turned into a nuclear war between the two South Asian neighbours."In my first 10 months, I ended eight wars... including Pakistan and India, which would have been a nuclear war. 35 million people, said the Prime Minister of Pakistan, would have died if it were not for my involvement," Trump said.The US president has previously made similar claims, stating that Sharif had credited him with saving millions of lives by helping end the conflict between the nuclear-armed neighbours. On earlier occasions, Trump had cited lower figures, including 25 million and, later, 10 million lives.But the fact that Trump is claiming credit for saving the Pakistani prime minister from India during the retaliator efforts is a major global newsTrump has repeatedly claimed credit for stopping the conflict between India and Pakistan, an assertion he has now made about 100 times since May 10 last year, when he announced on social media that India and Pakistan agreed to a full and immediate ceasefire after a long night of talks mediated by Washington.

# UK Introduces E Visa: What Does It Mean For Indian Travellers?




It is already known that several global countries have been largely amplifying their immigration operations in the recent past and the latest addition to the list is the United Kingdom.The United Kingdom has officially introduced a fully digital travel system, bringing major changes for international visitors, including Indians. Under the new rules, traditional paper visa stickers in passports are being phased out and replaced with electronic visas.From now on, Indian travellers who require a visa to enter the UK will receive only an eVisa. This means there will be no physical visa sticker placed in the passport. Instead, the visa will be issued in digital format and electronically linked to the traveller's passport.The new system is managed through an online account with UK Visas and Immigration. Applicants must create and maintain this account to access and prove their immigration status. The digital record will be used by airlines and border officials to verify travel permission before departure and upon arrival.Although the visa process remains similar, applicants still need to visit a visa application centre to submit biometric details such as fingerprints and photographs. However, they no longer need to leave their passport at the centre for visa stamping. This allows travellers to keep their passport with them during the processing period.The UK government says the new digital system is designed to make travel more secure, faster, and convenient for visitors while modernising border control procedures.

# Anil Ambani's House Got Seized: When and Why?




Anil Ambani who is the younger brother of Ambani household is facing a serious issue with regard to financial scam and it has reached a point where the ED has attached his house in Mumbai.The Enforcement Directorate (ED) has provisionally attached the lavish 17-storey Pali Hill residence 'Abode' of Anil Ambani, valued at ?3,716.83 crore, in connection with its ongoing money laundering and bank fraud probe tied to Reliance Communications.The attachment order was issued under the Prevention of Money Laundering Act as part of the broader investigation into alleged financial irregularities and loan defaults involving RCOM and its group companies.With this latest move, the total value of attached assets linked to Ambani and his group now exceeds ?15,700 crore, marking a significant escalation in enforcement actions. The high-value residential property is 66 metres tall with 17 floors and is located in one of Mumbai's most upscale neighbourhoods.Officials say the probe stems from allegations that RCOM and related firms availed loans worth over ?40,000 crore from domestic and international lenders, some of which were later classified as non-performing.The ED's investigation has also highlighted efforts to restructure ownership of certain assets including the Pali Hill property through a family trust to allegedly shield them from liabilities.Mr. Ambani, 66, is expected to appear before the ED for further questioning, marking the next phase of the federal probe. The case continues to unfold amid heightened scrutiny from multiple agencies and recent court rulings reinforcing fraud classifications against RCOM accounts.

# Bill Gates Admits To Affairs: What's Next?




Microsoft founder, and one of the richest human beings on the planet Bill Gates has finally responded to the series of allegations that are made against the recent Epstein files. He has acknowledged that he had indeed been in multiple affairs while being married.Recent reports claim that Bill Gates has acknowledged past personal mistakes during his marriage to Melinda Gates, including alleged relationships with two Russian women. The claims have surfaced in media discussions following renewed scrutiny of his personal life after his divorce in 2021.According to these reports, Gates is also said to have addressed staff members about his previous association with convicted offender Jeffrey Epstein.He reportedly apologized internally for maintaining contact with Epstein after his conviction, calling the meetings a serious error in judgment. Gates has previously stated in interviews that meeting Epstein was a mistake and that he regrets the association.The personal controversies have periodically drawn public attention, particularly because of Gates' global influence through his business ventures and philanthropic work.While he has admitted to certain past mistakes, he has also emphasized that those decisions were personal matters and not connected to his professional responsibilities.Neither Gates nor his representatives have publicly confirmed every detail circulating online, and some claims remain based on media reporting rather than direct statements. The situation continues to generate discussion across international media platforms.

రాయల్ జర్నలిజం

ROYAL JOURNALISM







## సౌతాఫ్రికా - వెస్టిండీస్ మ్యాచ్ ఫలితం పై భారత్ సెమీస్ లెక్కలు - డూ ఆర్ డై..!



టీ20 ప్రపంచ కప్ లో ఈ రోజు రెండు కీలక మ్యాచులు జరగనున్నాయి. సెమీస్ కు వెళ్లాలంటే ఈ రెండు మ్యాచుల ఫలితం టీమిండియా కీలకంగా మారుతున్నాయి. జింబాబ్వేతో విజయం మాత్రమే కాదు, అంతకు మించి అన్నట్లుగా గెలుపు ఉండాలి. రన్ రేటు పెంచుకోవటం అత్యవసరం. అదే విధంగా ఈ రోజు జరిగే మరో మ్యాచ్ లో వెస్టిండీస్ పైన సౌత్ ఆఫ్రికా గెలుపు భారత్ కు అవసరం. దీంతో.. ఇప్పుడు ఈ మ్యాచ్ పైనా టీమిండియా ఫ్యాన్స్ ఆసక్తి తో ఉన్నారు. ఈ రెండు మ్యాచుల ఫలితాలు టీమిండియా సెమీస్ ను డిసైడ్ చేయనున్నాయి.టీ20 ప్రపంచ కప్2026 గ్రూప్-1 లో నేడు రెండు సూపర్ -8 మ్యాచులు జరుగుతున్నాయి. ఒక మ్యాచులో భారత్ - జింబాబ్వే మ్యాచ్ తో పాటుగా సౌతాఫ్రికా - వెస్టిండీస్ మ్యాచ్ ఇప్పుడు సూపర్ - 8 లో ఆసక్తిగా మారుతున్నాయి. దక్షిణాఫ్రికా - వెస్టిండీస్ మ్యాచులో భారత్ ఫ్యాన్స్ దక్షిణాఫ్రికా గెలవాలని కోరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తర్వాత జింబాబ్వే మ్యాచ్‌లో భారీ నెట్ రన్‌రేట్‌తో గెలవాల్సి ఉంటుంది. అలానే వెస్టిండీస్ మ్యాచ్‌తో పాటు జింబాబ్వేపై కూడా దక్షిణాఫ్రికా గెలిస్తే భారత్‌కు రన్‌రేట్ లెక్కల అవసరం రాదు. జింబాబ్వేతో పాటు చివరి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై భారత్ గెలిస్తే సరిపోతుంది. కానీ దక్షిణాఫ్రికాపై వెస్టిండీస్ గెలిస్తే మాత్రం... మనం మిగతా రెండూ గెలిచినా సెమీస్ బెర్తు గ్యారంటీ లేదు. మూడు జట్లూ రెండేసి విజయాలతో సమానమైతే నెట్ రన్‌రేట్‌తో దక్షిణాఫ్రికా, విండీస్‌లకు వెనక్కి నెట్టడం భారత్‌కు అంత సులువు కాదనే విశ్లేషణలు ఉన్నాయి.మొత్తంగా జింబాబ్వేతో మ్యాచ్ బరిలోకి దిగడానికి ముందు టీమిండియాకు మరింత స్పష్టత వస్తుంది. అందుకే టీమిండియాతో పాటు అభిమానులు కూడా ప్రొటీస్ జట్టు గెలవాలి అని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జింబాబ్వేతో గురువారం జరిగే మ్యాచ్‌లో టీమిండియా తీవ్ర ఒత్తిడిలో బరిలో దిగుతోంది. మరోవైపు బలమైన ఆస్ట్రేలియాకు, శ్రీలంకకు షాకిచ్చి సంచలన ప్రదర్శన కనబరుస్తున్న జింబాబ్వే కూడా వెస్టిండీస్ చేతిలో ఓడిపోయింది. దాంతో మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ తప్పక నెగ్గాల్సిన పరిస్థితి జింబాబ్వేది. చిదంబరం స్టేడియం పిచ్ స్పిన్నర్లకు స్వర్గధామం. ఈ వరల్డ్ కప్‌లో స్ట్రయిక్ రేట్, సగటు స్కోర్ల కోణంలో పరిశీలిస్తే ఈ వికెట్‌కన్నా ఉత్తమమైనది మరొకటి లేదు. నల్ల మట్టితో తయారు చేసిన పిచ్‌పై మ్యాచ్ నిర్వహిస్తున్నారు. ఈ మ్యాచులో టాస్ కీలకంగా మారనుంది.

## అన్‌లక్కీ స్టార్ ఎంట్రీ.. ఆ ఇద్దరిపై వేటు!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. తమ రెండో సూపర్-8 పోరులో భాగంగా గురువారం చెన్నై వేదికగా జింబాబ్వేతో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తేనే టీమిండియా సెమీస్ రేసులో నిలవనుంది. ఓడితే మాత్రం ఘోర పరాభావంతో టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి ఉంటుంది.జింబాబ్వేపై గెలవడం కష్టం కాకపోవచ్చు. కానీ సౌతాఫ్రికా చేతిలో 76 పరుగుల తేడాతో ఎదురైన ఘోర పరాజయంతో టీమిండియా ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నది. అంతేకాకుండా భారత్ రన్‌రేట్ కూడా భారీగా పడిపోయింది. చివరి రెండు మ్యాచ్‌లు గెలిచినా సెమీస్ చేరలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు శ్రీలంకలోని స్లో పిచ్‌లపై ఆస్ట్రేలియాతో పాటు ఆతిథ్య జట్టుకు షాకిచ్చిన జింబాబ్వే.. అదే తరహా పరిస్థితులు ఉండే చెన్నైలో భారత్‌కు గట్టి షాకివ్వాలనే పట్టుదలతో ఉంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఈ మ్యాచ్ నేపథ్యంలో టీమిండియా తమ కాంబినేషన్‌లో మార్పులు చేయనుంది. ఓపెనర్‌గా సంజూ శాంసన్ ఆడటం ఖాయంగా కనిపిస్తోంది. అతను అభిషేక్‌కు జోడీగా ఓపెనింగ్ చేసే ఛాన్స్ ఉంది. ఇషాన్ మూడో స్థానంలో ఆడొచ్చు. ఈ టోర్నీలో ప్రత్యర్థి జట్లు తెలివిగా.. పవర్ ప్లేలో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఇషాన్, అభిషేక్, తిలక్‌లకు ఆఫ్ స్పిన్నర్లతో బౌలింగ్ చేయించడం ద్వారా పరుగులు చేయకుండా కట్టడి చేస్తున్నారు.కుడిచేతి వాటం బ్యాటరైన శాంసన్‌ను తీసుకోవడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తోంది. సంజూ బరిలోకి దిగితే రింకూ సింగ్‌పై వేటు పడే అవకాశం ఉంది. తండ్రి అనారోగ్యంతో అతను ఇంటికి తిరిగి వెళ్లి వచ్చాడు. ఫినిషర్‌గా అతను ఉండాలనుకుంటే అభిషేక్ శర్మ, తిలక్ వర్మలో ఒకరిపై వేటు పడనుంది.మరోవైపు వాషింగ్టన్ సుందర్ స్థానంలో అక్షర్ పటేల్ రావడం కూడా ఖాయమే. ఇక బౌలింగ్‌లో బుమ్రా సూపర్ ఫామ్ భారత్‌కు కలిసొచ్చే అంశం. అతనితో పాటు అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్‌తో కూడిన భారత బౌలింగ్ దాడిని తట్టుకుని నిలవడం జింబాబ్వేకు పెద్ద సవాలే. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా భారీ ఇన్నింగ్స్‌లు ఆడాల్సి ఉంది. శివమ్ దూబే సూపర్ ఫామ్‌లో ఉండటం జట్టుకు కలిసొచ్చే అంశం.జింబాబ్వేతో కాదు.. ఆ ఒక్క మ్యాచ్ ఫలితంపైనే టీమిండియా సెమీస్ ఆశలు!జింబాబ్వేతో కాదు.. ఆ ఒక్క మ్యాచ్ ఫలితంపైనే టీమిండియా సెమీస్ ఆశలు!

జింబాబ్వేతో భారత తుది జట్టు(అంచనా)

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా.

## 'లార్డ్ మార్కో'లో టాలీవుడ్ స్టార్!




హనీఫ్ అదేనీ దర్శకత్వంలో తెరకెక్కిన మాలీవుడ్ చిత్రం -మార్కో- ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ చిత్రంగా తెరకెక్కిన చిత్రం ఏ సర్టిఫికెట్ చిత్రంగా రిలీజ్ అయి ఇండియన్ సినిమా హిస్టరీ లోనే సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ స్థాయి హింసాత్మక చిత్రం రావడం అదే తొలిసారి. భారీ హింస.. రక్తపాతం తో ఒళ్లు గగుర్లు పొడిచే సన్నివేశాలెన్నో ఉన్నాయి. క్లైమాక్స్ లోనే ఈ కథకు ఇంకా కొనసాగింపు ఉంటుందని అర్దమైంది. దీంతో -మార్కో 2- ఎప్పుడు ఉంటుందని యాక్షన్ ప్రియులంతా నెట్టింట అడుగుతున్నారు.తాజాగా ఈ సినిమాకు సీక్వెల్ గా -లార్డ్ మార్కో- కూడా రెడీ అవుతోంది. -మార్కో-ని ఎక్కడ నుంచి ముగించారో -లార్డ్ మార్కో- అక్కడ నుంచే మొదలవుతుంది. ఇందులో ఉన్నిముకుందన్ మార్కో డి పీటర్ (మార్కో జూనియర్) పాత్రలో నటించాడు. యుక్తి తరేజా అనే మరియా అనే పాత్రలో హీరోయిన్‌గా కనిపించింది. సిద్దిఖ్ జార్జ్ డి పీటర్ (అడాట్టు జార్జ్ పాత్రలో అలరించగా, జగదీష్ టోనీ ఐజాక్ పాత్రలో ఆకట్టుకున్నాడు. ఇంకా కబీర్ దుహాన్ సింగ్ సైరస్ ఐజాక్ పాత్రలో (విలన్) లో అదరగొట్టాడు. అభిమన్యు శమ్మి తిలకన్ రస్సెల్ ఐజాక్ పాత్రలో నటించాడు.అన్సన్ పాల్ దేవరాజ్ (దేవ్) పాత్రలో, ఇషాన్ శౌకత్ విక్టర్ డి పీటర్ (హీరో తమ్ముడి) పాత్రలోనూ ఆద్యంతం ఆకట్టుకున్నారు. ఈ పాత్రలన్నీ లార్డ్ మార్కోలో కొనసాగింపు కొనసాగుతాయి. వీటితో పాటు అదనంగా మరికొన్ని పాత్రలు యాడ్ అవుతాయి. అయితే ఇందులో ఓ తెలుగు హీరో కూడా నటిస్తున్నాడనే ప్రచారం జరుగుతోంది. పాన్ ఇండియాలో రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఓ తెలుగు హీరోను పెట్టుకుంటే మార్కెట్ పరంగా మరింత కలిసొస్తుంది. దీనిలో భాగంగా యూత్ స్టార్ నితిన్ ని నిరంగంలోకి దించుతున్నారుట. ఓ కీలక పాత్రలో నితిన్ నటించే అవకాశాలున్నాయంటున్నారు.అదే జరిగితే నితిన్ కెరీర్ కొత్త టర్నింగ్ తీసుకుంటుంది. కొంత కాలంగా నితిన్ కు సక్సెస్ లు లేని సంగతి తెలిసిందే. ఏ సినిమా చేసినా నష్టాలు తప్ప రూపాయి లాభం రావడం లేదు. పైగా రొటీన్ చిత్రాలు గా తేలిపోతున్నాయి. నితిన్ కెరీర్ మొత్తంలో చేసిన ప్రయోగాలు చాలా తక్కువే. ఈ నేపథ్యంలో లార్డ్ మార్కో లాంటి చిత్రంలో సరైన రోల్ పడితే? కెరీర్ పరంగా కలిసొస్తోంది. ఈ విషయంలో నిర్మాత దిల్ రాజు సహకరించే అవకాశం ఉంది. ఇప్పటికే హనీఫ్ అదేనితో దిల్ రాజు కు కమిట్ మెంట్ ఉన్న సంగతి తెలిసిందే. మార్కో విజయం చూసి అతడితో సినిమా నిర్మించేందుకు అడ్వాన్స్ చెల్లించారు. రాజుగారుకి ఎలాగూ నితిన్ బంధువు. కాబట్టి ఆయన మాటను నితిన్ కాదనలేదు.

## 2026 లో యువ దర్శకులదే హవా!



రాజమౌళి, సుకుమార్, సందీప్ రెడ్డి వంగా, కొరటాల శివ, త్రివిక్రమ్ లాంటి సీనియర్ డైరెక్టర్ల చిత్రాలేవి ఈ ఏడాది రిలీజ్ అయ్యే పరిస్థితి లేదు. వీరిలో కొంత మంది కొత్త చిత్రాలతో ఆన్ సెట్స్ లో బిజీగా ఉండగా, మరికొంత మంది కొత్త ప్రాజెక్ట్ లను సెట్ చేసుకునే పనిలో పడ్డారు. వీరందరిపై స్క్రీన్ పై కనిపించేది వచ్చే ఏడాది మాత్రమే . అప్పటి వరకూ టాలీవుడ్ లో హడా ఎవరిది అంటే యువ దర్శకులదనే చెప్పాలి. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న -పెద్ది- ఈ సమ్మర్ లో పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. చెప్పుకోవడానికి పెద్ద ప్రాజెక్ట్.కానీ బుచ్చిబాబు మాత్రం యువ దర్శకుడే. అతడికిది కేవలం రెండవ చిత్రం మాత్రమే. -ఉప్పెన- మంచి విజయం సాధించడంతో అతడిపై నమ్మకంతో రామ్ చరణ్ ఛాన్స్ ఇచ్చాడు. రోహిత్ కె.పి అనే కొత్త కుర్రాడు సాయి తేజ్ హీరోగా నటిస్తోన్న -సంబరాల ఏటిగట్టు- తో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ చిత్రాన్ని 100 కోట్ల బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇదొక హై-వోల్టేజ్ పీరియడ్ యాక్షన్ డ్రామా. 1960ల నాటి నేపథ్యంలో సాగే కల్పిత కథగా రూపొందిస్తున్నారు. ఈ సినిమా కోసం భారీ సెట్స్ వేయడమే కాకుండా, గ్రాఫిక్స్ విఎఫ్ ఎక్స్ పరంగా కూడా అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నారు.రోహిత్ కె.పీ -లాల్ సింగ్ చద్దా- , -బంటీ ఔర్ బబ్లీ 2- వంటి సినిమాలకు కాస్ట్యూమ్ డిజైనర్‌గానూ పనిచేసాడు. అలాగే తొలి సినిమా -బింబిసార-తో వశిష్ట మంచి విజయాన్ని అందుకున్నాడు. దీంతో మెగాస్టార్ చిరంజీవి పిలిచి మరీ అవకాశం ఇచ్చారు. ఇద్దరి కాంబినేషన్ లో -విశ్వంభర- తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. దర్శకుడిగా వశిష్టకు ఇది రెండవ చిత్రం. సోషియా ఫాంటసీ థ్రిల్లర్ ఇది. సినిమా విజువల్ గా హైలైట్ కానుంది. ఆ కారణంగా ప్రాజెక్ట్ రిలీజ్ కూడా ఆలస్యం జరుగుతోంది. అలాగే మ్యాచో స్టార్ గోపీచంద్ కథనాయకుడిగా సంకల్ప్ రెడ్డి మరో ప్రయోగాత్మక చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే.ఇది ఏడవ శతాబ్దానికి చెందిన కథగా హైలైట్ అవుతుంది. -ఘాజీ- తర్వాత సంకల్ప్ కు సరైన సక్సెస్ పడని నేపథ్యంలో ఈ సినిమా తో బౌన్స్ బ్యాక్ అవుతాడని ఆశీస్తున్నారు. అలాగే శ్రీకాంత్ ఓదెల తన రెండవ చిత్రాన్ని నేచురల్ స్టార్ నాని హీరోగా -ది ప్యారడైజ్- ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఇది. ఇద్దరి కాంబినేషన్ లో తొలిసారి రిలీజ్ అయిన -దసరా- భారీ విజయం సాధించడంతో? వెంటనే మళ్లీ చేతులు కలిపారు. ఈ సమ్మర్ లోనే ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఇంకా నాగ చైతన్య హీరోగా కార్తీక్ దండు -వృశకర్మ- అనే మిస్టకల్ థ్రిల్లర్ ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం సమ్మర్ ముగిసేలోపు రిలీజ్ కానుంది.

## ఛార్మినార్ వీధుల్లో షాపింగ్ చేస్తున్న బిగ్ బాస్ బ్యూటీ!



బిగ్ బాస్ సీజన్ 4లో తన సైలెంట్ పర్ఫార్మెన్స్‌తో, మెస్మరైజ్ చేసే లుక్స్‌తో రాత్రికి రాత్రే పాపులర్ అయిన బ్యూటీ దివి వద్యా. కేవలం రియాలిటీ షోకే పరిమితం కాకుండా, మెగాస్టార్ చిరంజీవి వంటి స్టార్ల ప్రశంసలు అందుకుని టాలీవుడ్‌లో తనదైన ముద్ర వేస్తోంది. దివి వద్యా తన అందంతో, చమత్కారంతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటుంది. తాజాగా హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ వీధుల్లో ఆమె చేసిన సందడి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బ్లాక్ కలర్ మిడ్డీలో మెరిసిపోతూ ఛార్మినార్ పరిసరాల్లో షాపింగ్ చేస్తూ కనిపించిన దివి, ఆ ఫోటోలను 'హైదరాబాద్ థింగ్స్' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. పక్కా హైదరాబాదీ అమ్మాయిలా ఆమె అచ్చమైన నగర సొగసులను ఎంజాయ్ చేస్తున్న తీరు నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది..సాధారణంగా సెలబ్రిటీలు పెద్ద పెద్ద మాల్స్‌లో షాపింగ్ చేస్తుంటారు, కానీ దివి మాత్రం హైదరాబాద్ అసలైన రుచిని, సంస్కృతిని ఆస్వాదించడానికి ఇష్టపడుతుంది. తాజాగా ఛార్మినార్ వద్ద ఉన్న లాడ్ బజార్ వీధుల్లో దివి షాపింగ్ చేస్తూ కెమెరాకు చిక్కింది. ఇక నలుపు రంగు ఫుల్ మిడ్డీ ధరించి, ఎంతో క్యూట్ లుక్ తో కనిపిస్తున్న ఆమెను చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. ఆ పాతబస్తీ బ్యాక్‌గ్రౌండ్‌లో దివి ఇస్తున్న ఫోజులు చూస్తుంటే, ఒక అందమైన పెయింటింగ్‌లా ఉన్నాయంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.దివి షేర్ చేసిన ఈ ఫోటోలకు 'హైదరాబాద్ థింగ్స్' అని క్యాప్షన్ ఇచ్చింది. ఇందులో కేవలం తన ఫోటోలు మాత్రమే కాకుండా, పాతబస్తీలోని గాజుల దుకాణాలు, అక్కడి ఇరుకైన వీధులు, నగర సందడిని కూడా చూపించింది.ఇక తన సొంత నగరమైన హైదరాబాద్‌ను ఎంతగా ప్రేమిస్తుందో ఈ పోస్ట్ ద్వారా మరోసారి నిరూపించుకుంది. ఒక సాధారణ అమ్మాయి లా అందరితో కలిసిపోయి ఆమె షాపింగ్ చేస్తున్న తీరు చూస్తుంటే, ఆమె సింప్లిసిటీకి ఎవరైనా హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM